హాయిగా... గత వారంలో పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం : fb.com/vaartha
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
11-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 344 పేజీలు: 08+4 వెల: 6.50

అంతరిక్షంలో చైనా 'త్రీగోర్జెస్' డ్యామ్!

ఇండియా కూటమి తాత్కాలికం కాదు..శాశ్వతం: ఫరూక్

# అమరావతికి సాటిలేదు..

## రూ.50వేల కోట్లతో అభివృద్ధి పనులు

### ఇది స్వయం ఆధారిత ప్రాజెక్టు

### టిడిఆర్ బాండ్ల దోషుల్ని వదలం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జనవరి 10 ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పునర్ఘాటించారు. ఆ నగరంతోపాటు విశాఖ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి లాంటి పట్టణాలను అభివృద్ధి చేస్తామన్నారు. భవిష్యత్తులో పట్టణాభివృద్ధి జరిగి మన నగరాలు కూడా అగ్రస్థానంలో ఉండాలి. అనధికారిక నిర్మాణాలు చేపట్టవద్దు. ఇసుకను ఉచితంగా ఇస్తాం. ఎక్కడా ఇసుక అక్రమ రవాణాను అనుమతించం. దీనిపై ఇప్పటికే కలెక్టర్ల, ఎస్పీలకు ఆదేశాలు ఇచ్చాం. అధికారులు తప్పు చేసినా క్షమించను, అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వ్యవసాయం, పర్యాటకం ఊపందుకోవాలి రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి, వ్యవసాయం లాభసాటి కావాలి, పర్యాటకం ఊపందుకోవాలి, సంపద పెరగాలి.. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుంది. శుక్రవారం ఒక స్థిరాస్థి సంస్థ ప్రదర్శనను ఆయన లాంఛనంగా ప్రారంభించి,మాట్లాడారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు నిర్మాణ రంగంపై ఆధారపడ్డాయి. గత ఐదేళ్ల ఇసుక లభించక భవన నిర్మాణ రంగం కార్మికులకు సరైన ఉపాధి ఉండేది కాదు. మా ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానానికి శ్రీకారం చుట్టాం. ఇసుక కొరత లేకుండా చేశాం. ఎవరైనా ఇసుక లభ్యం కాకపోతే.. గట్టిగా అడిగే హక్కు ఈ ప్రభు త్వం ఇచ్చింది. రియల్ ఎస్టేట్ రంగం వాటా జీడీపీలో 7.3 శాతం ఉంది. 2047కు 20 శాతం పెరిగి, 5.8 ట్రిలియన్ డ్రాలర్లు ఆర్జి స్తుంది. అన్ని రంగాలు అభివృద్ధి చేస్తే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. నాగరిక సమాజంలో నిర్మాణం అనేది నిత్యం జరుగు తూనే ఉంటుంది. అమరావతి అభివృద్ధి జరిగి ఉంటే ఈ ప్రాంతం మరింత నిలదొక్కుకుని ఉండేది. కానీ ఐదేళ్ల నిర్వీర్యం చేసి రాష్ట్రంలో నిర్మాణాన్ని నిలదొక్కకోకుండా చేశారు. కూల్చివేతలతో భయభ్రాంతులకు గురిచేయడంతో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతింది. నిర్మాణ, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చాం. నా జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా భూ సమస్యలు వస్తున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రికార్డులు తారుమారు చేసి భూకబ్జాలకు పాల్పడ్డారు. ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్ తెచ్చి ఇష్టానుసారంగా చేయాలని చూశారు.అందుకే అధికారంలోకి వచ్చాక రద్దుచేసి, యాంటీ >>2



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

## మృతుల కుటుంబాలకు నేడు పరిహారం అందజేత

### నివేదిక అందితే బాధ్యులపై కఠిన చర్యలు

### క్షమాపణ చెప్పినంతమాత్రాన ప్రాణాలు తిరిగిరావు

### అత్యవసర సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠద్వార దర్శనంకోసం వచ్చి తిరుపతిలో మొన్న జరిగిన తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా >>2

## సంక్రాంతికి 1370 ప్రత్యేక బస్సులు

### రద్దీకి అనుగుణంగా బస్సులు పెంచుతాం: ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు

**సచివాలయం, జనవరి 10, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సమయంలో బస్టాండ్‌లో వేచి ఉండే చివరి ప్రయాణికుడిని సైతం సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని ఏపిఎస్‌ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అధికారులకు సూచించారు. సంక్రాంతి పండుగని పురస్కరించుకుని ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై విజయవాడ జోన్ ఉన్నతాధికారులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరికీ సంతోషాన్ని నింపాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి స్వంత ఊర్లకు చేరుకునే ప్రయాణికులకి ఏ విధమైన ఆటంకం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. హైదరాబాదులో ఉండి సంక్రాంతి రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అపరేషన్స్) అప్పలరాజుతో ఫోనులో మాట్లాడి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైవర్లు హైదరాబాద్ నుండి వచ్చే, వెళ్లే దారిలో రోడ్డు డివైడింగ్‌ను గమనించి జాగ్రత్తగా బస్సులను నడపాలన్నారు. ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. సంక్రాంతి రద్దీనీ దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా సిబ్బంది, అధికారులు బస్టాండ్‌లో ప్రత్యేక విధులకి హాజరై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ప్రయాణికుల కోసం కల్పించిన ముందస్తు రిజర్వేషన్ స్థితిని, పరిస్థితిని ఎప్పటికప్పుడూ పరిశీలన చేసుకంటూ, అవసరమైతే బస్సుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విజయవాడ, ఇతర ప్రధాన ముఖ్య బస్ స్టేషన్లలో ప్రయాణికుల రద్దీనీ తగ్గించే విధంగా కృషి చేయాలన్నారు. చివరి ప్రయాణికుడిని సైతం వదలకుండా వారి గమ్యస్థానం చేర్చేలా కృషి చేయాలన్నారు. బస్ స్టేషన్ పరిధిలో ఏ ఇతర ప్రవేటు వాహనాలు నిలపకుండా తగినచర్యలు తీసుకోవాలని అధికారులకు >>2



## ఈ నెలలోనే పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం

**విజయవాడ జనవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టులో భాగంగా కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి కసరత్తు ముమ్మరం చేసింది.ఈ డయాఫ్రం వాల్ ఏ తరహా కాంక్రీటు సమ్మేళనాన్ని వినియోగించాలన్న అంశంపై స్వదేశీ విదేశీ నిపుణులతో పాటు వివిధ పరిశోధన సంస్థల ప్రతినిధుల మధ్య లోతైన చర్చ జరిగింది. ఆఫ్రి డిజైన్ కన్సల్టెన్సీ తిరుపతి ఐఐటీ విదేశీ నిపుణులు టీ-16 సమ్మే ళనాన్ని ప్రతిపాదించగా, >>2

## వైద్య సేవలలోకి మరో 8వేలమంది

### ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్



ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జనవరి 10,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య సేవరంగంలో పలు కేటగిరీల్లో 7 నుంచి 8 వేల సిబ్బంది నియామకానికి అవకాశాలు ఉన్నట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు,ప్రజారోగ్య పరిరక్షణ కోసం రాష్ట్రంలో అమలవుతున్న పలు పథకాల నిర్వహణ తీరు, వైద్య సిబ్బంది కొరత, సిబ్బంది దృక్పధం, జవాబు దారీతనం విషయాలకు సంబంధించి >>2

## భోగాపురం భూములపై మంత్రుల కమిటీ

**విజయవాడ,జనవరి10.ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు అదనంగా 500 ఎకరాల భూమి కేటాయించాలన్న ప్రతిపాదనపై మంత్రుల కమిటీ ఏర్పాటు చేశారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పనాశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుకుని ఉన్న 500 ఎకరాల భూమిని అప్పగించాలంటూ జీవీఐఏఎల్ ప్రతిపాదన ఇచ్చారు. అంతర్జాతీయ విమానాశ్రయం పక్కనే సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం ఈ భూమి అవసరం అని జీవీఐఏఎల్ పేర్కొంది. స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా ఉత్తరాంధ్రలో సామాజిక, ఆర్థిక అభివృద్ధి అంశాలను అధ్యయనం చేయాల్సిందిగా మంత్రుల కమిటీకి ప్రభుత్వం సూచించింది.

ఏవియేషన్ రంగంలో హైటెక్ ఉత్పత్తి, అనుబంధ సేవలు, ఏవియేషన్ హబ్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలనూ అధ్యయనం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జీఎంఆర్ విశాఖ గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు భూ కేటాయింపు తర్వాత భూమి అభివృద్ధికి సంబంధించి ఆదాయం వచ్చేలా వివిధ అంశాలను పరిశీలించాలని జీఓఎంకు సూచించారు.వీలైనంత త్వరలో అధ్యయనానికి సంబంధించిన నివేదిక సమర్పించాలని మంత్రుల కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. కాగా భోగాపురంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు అభివృద్ధికి 2203 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది.

ఆ ప్రాంతంలో 2703 ఎకరాల భూమిని కేటాయించాలంటూ జీవీఐఏఎల్ ప్రతిపాదన సమర్పించింది. అదనపు 500 ఎకరాల భూ కేటాయింపునకు సంబంధించి అధ్యయనానికి మంత్రుల కమిటీ ఏర్పాటు చేశారు. కాగా భోగాపురంలో విమానాశ్రయ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. తొలిదశలో భాగంగా ఎయిర్ స్పేస్, ఎడ్యుకేషన్ జోన్, ఎయిర్ సిటీ, ఇండస్ట్రియల్ జోన్, విడి భాగాల తయారీ పరిశ్రమలు, హెల్త్‌కేర్ జోన్, ఆరోగ్య, ఆతిథ్య రంగాల అభివృద్ధి పనులు పూర్తి చేయనున్నారు. ప్రతి సంవత్సరం 6.8 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించే లక్ష్యంగా ఎయిర్ పోర్టును తీర్చిదిద్దుతున్నారు. దీనిని అంచెలంచెలుగా 40 లక్షలకు పెంచున్నారు.

# పాడి రైతు అభివృద్ధే ధ్యేయం

### కుమారపురంలో గోకులం ప్రారంభించిన డి.సిఎం పవన్, రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలు ఆరంభం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాడి రైతు అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నిర్మించిన12,500 గోకులాలను పిఠాపురం మండలం కుమార పురంలో శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆ గ్రామంలో యాతం నాగేశ్వరరావు రైతు రూ 1.85 లక్షలతో నిర్మించిన మినీ గోకులాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం 4 గోవులను అందజేశారు. గోమాతను పూజించి, పశుగ్రాసానందించారు. అతి తక్కువ సమయంలో గోకులం నిర్మాణం చేపట్టడం పై అధికారులను ప్రశంసించారు. గోకులంలో అందించే మౌలిక వసతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను ఆయన పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశుగణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ చిత్ర ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పిఠాపురం నియోజవర్గ



శుక్రవారం గోకులం ప్రారంభించి గోవుకు మేతను అందిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

పరిధిలో ఇప్పటివరకు పూర్తి చేసిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన పోస్టర్‌ను ఆయన పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యు లు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజవర్గ జనసేన, టిడిపి, బిజెపి ఇన్చార్జులు మర్రెడ్డి శ్రీనివాస్, ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, కృష్ణంరాజు, జిల్లా ఉన్నతాధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి ఆలయం వద్ద నిర్మించిన ఈ గోకులాన్ని ప్రారంభించి రైతు యాతం నాగేశ్వరరావుకి అందజేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రూ. 1.85 లక్షల వ్యయంతో దీన్ని నిర్మించారు.

మినీ గోకులాన్ని ప్రారంభించి నాలుగు గోవులను రైతుకి అందజేశారు. ఇదే వేదిక నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను లాంఛనంగా ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో భారీ సంఖ్యలో గోకులాల నిర్మాణం పూర్తి చేసి రికార్డు సృష్టించారు. కొబ్బరికాయ కొట్టి శాస్త్రోక్తంగా కుమారపురం మినీ గోకులాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్ గోమాతను పూజించి, పశుగ్రాసాన్ని అందించారు. అనంతరం గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. గోకులం షెడ్లలో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను పశుసంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అందిస్తున్న సదుపాయాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశుగణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ చిత్ర ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు.

# తిరుమలలో 'వైకుంఠ'శోభ

### శ్రీవారిని దర్శించిన పలువురు ప్రముఖులు, ఆగమోక్తంగా తెరచుకున్న వైకంఠద్వారాలు



శుక్రవారం తిరుమల ఆలయం ముందు బ్రహ్మముహూర్తంలో భక్తులు

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల సందర్భంగా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు శుక్రవారం వేకువజామున 1.30గంటలకు తెరచుకున్నాయి. వైఖానస ఆగమోక్తంగా విశేష పూజాదికార్యక్రమాలు, కైంకర్యాలు నిర్వహించిన శ్రీవారి ఆలయ అర్చకులు, అధికారులు తెల్లవారుజామున 2గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరిచారు. ప్రత్యేక పూజలు చేసి ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణ చేసిన అర్చకులు తెల్లవారుజామున 3.45గంటల నుండి తిరుమలకు చేరుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రము ఖులు, టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నా యుడు దంపతులు, కుటుంబసభ్యులు, బోర్డు సభ్యులు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో బాటు ప్రముఖులు వారివారి కుటుంబాలతో కలసి వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. ముందుగా నిర్ణయించిన సమయం కంటే 45నిమిషాలు ముందే విఐపిలకు హారతి లేని లఘుదర్శనం కల్పించారు. ప్రముఖులందరూ ఎంతో భక్తిభావంతో పవిత్రంగా వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శనం చేసుకున్నారు. వీరందరికీ టిటిడి అధికారులు ఆలయ అధికారులు ఆలయ సంప్ర దాయం మేరకు దర్శనాలు చేయించారు. ముక్తి మార్గమైన వైకుంఠద్వార దర్శనాలను టిటిడి అధికారులు ప్రముఖులందరికీ చేయించిన తరువాత ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు, టోకెన్లు పొందిన సామాన్యభక్తులను ఉదయం 8గంటలకు అనుమతించారు. వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంధ్రనాథ్, భాస్కర్, సత్రా నాయక్ పర్యవేక్షణ చేశారు.



## చెవిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పోక్సో కేసులో చెవిరెడ్డి వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. బాలికపైఅత్యాచారం జరిగిందంటు అసత్య ప్రచారం చేశారని ఆరోపణలపై చెవిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ చట్టం, పోక్సో కింద కేసు నమోదు చేశారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిపై గతంలో పోలీసులు పోక్సో కేసు నమోదుచేశారు. తిరుపతి జిల్లాకి చెందిన ఓ బాలికపై అత్యాచారం జరిగిందంటూ వ్యాఖ్యానించడంతో పాటు సోషల్ మీడియాలో ప్రసారం చేశారన్న ఆరోపణలతో చెవిరెడ్డిపై కేసు నమోదైంది. వాస్తవాలు నిర్ధారించుకోకుండా తప్పుడు ప్రచారం చేయడంపై పోలీసులుతీవ్రంగా పరిగణించారు.దీంతో బాలిక తండ్రి ఫిర్యాదు ఆధారంగా పోక్సో కేసు నమోదు చేశారు.

**ఇదీ ఘటన:** బాలిక పాఠశాల నుంచి ఇంటికి వస్తుండగా కొంతమంది దుండగులు తనపై దాడి చేసి మత్తు మందు తాగించారని తల్లిదండ్రులకు చెప్పింది. అయితే బాలిక చెప్పిన దాంట్లో ఎటువంటి నిజంలేదని పోలీసులు తరువాత తేల్చారు. బాలికకు సహచర విద్యార్థితో స్నేహం ఉంది. ముందుగా అనుకున్న ప్రకారం వారిద్దరూ స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే మార్గంలో కలుసుకున్నారు. ఆలస్యం కావడంతో తల్లిదండ్రులు వెతుక్కుంటూ రావడాన్ని గమనించిన బాలిక వెంటనే గాజులతో తనశరీరంపై గాయాలు చేసుకుని, వారికి అబద్ధం చెప్పింది.

బాలుడితో తన స్నేహం బయటపడు తుందనే కారణంతోనే ఇలా కట్టుకథ అల్లింది. దీనిపై వాస్తవాలు నిర్ధారించుకోకుండానే బాలిక చదివే పాఠశాలకు వెళ్లిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆమెపై అత్యాచారం జరిగిందని, బాలికకు అం డగా ఉంటామంటూ వ్యాఖ్యలు చేశారు.

అయితే అనంతరం బాలికకు వైద్యపరీక్షలు చేయగా అం దులో అత్యాచారం జరగలేదని తేలింది. ఈ విష యాన్ని పోలీసులు తెలిపినా, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసినట్లు తేల్చారు.

ఇరవయ్యేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించేవారే యువకులు.

-జార్జ్ వాషింగ్టన్

# కోడి పందాలు

సంక్రాంతివేళ కోడి పందాలకు షరా మామూలే! విశేష ప్రాముఖ్యత ఉంది. అది గ్రామీణ సంప్రదాయానికి ఆటపట్టు. తెలుగు రాష్ట్రాలలో కోడి పందాలు గ్రామీణ సంప్రదాయ మనికకరంటే, ఆ సందర్భంగా జరిగే జూదపు వ్యవహారం చట్టవిరుద్ధమని మరొకరంటారు. ఇలా అనే రెండు వర్గాల వాదనలనూ కాదనలేం. అలా అని ఏ విధంగానూ ఆపలేం. సంక్రాంతి బరిలో కోడి పందాలంటే అదో ఉత్సాహం. ఇలా ఊరికే ఉత్సాహాన్ని ఎవరూ ఆపలేమని ఏనాడో నిర్ధారణ అయిపోయింది. దానిఉనికి కోల్పోకుండా తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుతున్న గ్రామీణ ప్రజానీకానికి కృతజ్ఞతలు చెప్పకుండా ఉండలేము. ప్రధానంగా ఒకప్పుడు గోదావరితీర ప్రాంత ప్రజలకుసంక్రాంతి వేళ ఇది ఓ ఆటవిడుపు సంప్రదా యంగా ఉండేది. కాగా ఇప్పుడు దాదాపు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలకూ విస్తరించింది. గత చరిత్ర చూస్తే 'పందెంకోళ్ల' ఆట కట్టించడం ఎవరికీ వీలుకాలేదు. ప్రభుత్వంలో పాలకులెవరున్నా వాటిని తాము ప్రోత్సహించేది లేదని గట్టిగా చెప్పడమో పోలీసువారి ద్వారా హెచ్చరికలు జారీ చేయడమో తప్ప ఏవిధంగానూ కోడిపందాలు జరుగకుండా నిరోధించలేని పరిస్థితి. ఇదొక సంప్రదాయంలాకాక 'జూద' వ్యసనాన్ని ప్రోత్సహించే విధంగా ఉంటుందని అభియోగాలు, అనుమానాలు తలెత్తినప్పుడల్లా ధర్మాసనాల జోక్యమూ తప్పటం లేదు. ఇదంతా షరామామూలే. ఈ యేడాది ఇంతవరకు తెలుగు రాష్ట్రాలలో తమ పందెం బరులను ముస్తాబు చేసుకుంటున్నారు. అసలు సిసలు కోళ్లను 'పందెం'లోకి పంపాలంటే వాటి పోషణ ఆషామాషీకాదు. వాటిని పోషించడమూ, పందానికి తయారు చేయడానికి ఏ కుక్కుటశాస్త్రమూ అక్కర్లేదు. గ్రామీణులకు వెన్నతో పెట్టిన విద్య. తెలుగునాట ఏగ్రామానికి వెళ్లినా, పందెపు కోళ్ల రెక్కల చప్పుడు వినిపిస్తుంది. సంక్రాంతి తిరునాళ్లంతా ఇదే ముచ్చట. పందెగాళ్ల చేతిలో ఆప్యాయంగా ఒదిగిపోయిన కోళ్లను చూస్తే నిజంగానే ముచ్చటేస్తుంది. సంక్రాంతి వేళ హరిదాసుల కీర్తనలు, భోగి మంటల స్వాగతంతోపాటు పందెంకోళ్ల పిలుపులు మనల్ని అలరిబస్తుంటాయి. ఆనక అవే కోళ్లు పందెం బరిలోకి దిగి నువ్వా!నేనా అని పోటీపడితే దాని పౌరుషాన్ని చూసి ఎగిరిగంతేయడమే గ్రామీణ రైతులకు ఆనందాన్నిస్తుంది. అదో క్రీడేతప్ప. ఆటవిక వ్యవహారం కాదని గ్రామవాసులు నమ్మబట్టే కోడి పందాలకు ఇప్పటికీ ఆదరణ ఉంది. పందెం బరిలో దిగాక ఎదురొచ్చే కోడిపై ఎత్తుకు ఎగిరి తన్నడం పందెంకోడి నైజం. పందెం కోళ్లుగా డేగ, పచ్చకాకి, సితువా వంటి జాతులను ఇందుకోసం వినియోగిస్తారు. నిజానికి కోడి పందాలు ప్రాచీన కాలం నాటి సంప్రదాయమే. కానీ ఇప్పుడది ఆధునికత సంతరించుకొంది. ఈ క్రీడలో ప్రాణనష్టమేదీ ఉండదు.

కానీ పందెంలో పాల్గొన్నవారు కోట్లాది రూపాయలు పందెంకాస్తారు. పందెం సొమ్ము జమ చేయడంలో కూడా వారిలో ఎలాంటి తిరకాసు ఉండదు. 'మాటంటే మాటే'. కానీ కోట్లాది రూపాయలు చేతులు మారే ఈ ఆటలో ఓడిన వారు ఆస్తులు కోల్పోయిన సందర్భాలు తారసపడుతుంటాయి. ఆయేటికాయేడు పందెం నిబంధనలు మారినా పందెం సొమ్ము పెరుగుతుండడమే ఇక్కడ అభ్యంతరకరంగా చెబుతుంటారు. పందెం ఓడిన వాడు కాని, గెలిచినవాడు కాని ఈ ఆటపై ఎలాంటి ఆరోపణలు చేసిన సందర్భాలు లేవనే చెప్పాలి. కనుక ఎవరినీ నిందించలేం. పందెం బరిలున్నచోట మట్కా, జూదాలు, పందాలుపై పందాలు ఉంటాయి. ప్రపంచ దేశాల్లో సైతం అనాది కాలంనాటి ఇలాంటి పోటీలకు అడ్డుకట్ట వేయడం సాధ్యంకాలేదు. గోదావరిజిల్లాల్లో ప్రధానంగా కోనసీమలో కొబ్బరిచెట్ల నడుమ బరులు ఏర్పాటవుతుంటాయి. ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులు కూడా పాల్గొనడం పందాలాడడం ప్రత్యేకత. సంక్రాంతి బరిలోకి తమ కోడి పుంజును దింపాలంటే దాదాపు ఆరు నెలల నుంచే జాతి కోళ్లను మచ్చిక చేసుకొని దానిపై లక్షలాది రూపాయలు పెట్టుబడిపెడ్తారు. వాటిని పందెంకోళ్లుగా మార్చే ప్రక్రియలో పందెగాళ్ల ఎన్నోతిప్పలు పడాల్సివస్తుంది. సాధారణంగా తీసుకునే ఆహారానికి రెట్టింపు ఆహారాన్ని తినిపించాలి. దీనికే భారీఎత్తున ఖర్చవుతుంది. ఒక్కో కోడికి లక్ష రూపాయలు ఖర్చవుతుంది. కోడి పుంజుల ఎంపికలో యజమానులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. ప్రత్యేక మేతగా జీడిపప్పు, బాదం,పిస్తాలను ఆహారంగా ఇస్తారు. కొత్తగా విదేశీ పుంజులనుకూడా బరిలోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతికి యువజన చైతన్యం చేకూర్చే కబాడీ, ఖోఖో వంటి ఆటలకు ప్రాధాన్యముంటుంది. కోడి పందాల్లో కొత్త పోకడలు రాకుండా చూసేందుకు అన్ని ఏర్పాట్లున్నా గుండాట,పేకాట,మూడుముక్కలాట వంటి ఆటలు దారితప్పకుండా పోలీసు నిఘా ఏర్పాటుతో పందెగాళ్లకు అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. చట్టబద్ధత ఏదీలేకున్నా తెలుగునాట ఆబాలగోపాలం పందెం బరిలకు ఒకసారైనా వెళ్లి వద్దా మన్న ఉత్సుకత ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా మహిళలు కూడా పందెంబరులకు వచ్చి గోదాలోకి దిగుతున్నారు. పందాలు కట్టారంటే ఎవరైనాసరే అక్కడికక్కడే సెటిల్‌మెంట్ జరిగిపోతుంది. కనుక ఎలాంటి గొడవలుండవు. తెలుగురాష్ట్రాల్లో ఈ యేడాది కోడిపందాలు దాదాపు 400 కోట్ల రూపాయలమేరకు జరుగుతాయని అంచనా. ఈ నేపథ్యంలో అనుమతులు, నిబంధనలు పెడుతూ వాటిని ఆచరించలేని వారి మీద నియంత్రణ చర్యలు తీసుకుంటూ ఆపైన నిబంధనల ఉల్లంఘన పేరిట కేసులు పెట్టే కన్నా పోలీసులు సంయమనం పాటిస్తే మంచిది.

విజయాన్ని నిరంతరం నిలబెట్టుకోవడమే విజేతకు ఎదురయ్యే అసలైన సవాలు.



రవీంద్రనాథ్ ఠాగూర్

స్నేహంపై ఆధారపడ్డ వ్యాపారం కన్నా వ్యాపారపరంగా ఏర్పడ్డ స్నేహమే మంచిది.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



### పునరావృతం కాకూడదు

జనవరి 8న తిరుపతి పుణ్యక్షేత్రంలో తొలిసారిగా టికెట్ టోకెన్ల కోసంభక్తులు పరుగులుపెడుతుండగా సంభవించినతొక్కిసలాటలో ఆరుగురు మరణించడం విచారకరం. వీరు నిజంగా భక్తులా?ముమ్మాటికీ కాదు. భక్తులే అయితే సంపూర్ణ క్రమశిక్షణను పాటిస్తారు. వీరి నిర్లక్ష్యం వల్ల మరణాలుజరిగితే వెంటనే దేవస్థానం వారిని, పోలీసులను, ప్రభుత్వాన్ని ఆడిపోస్తారు. ఎందెందు వెతికినా అందందే గలడనికదా మనవేదాలు,ఇతిహాసాలు, పురాణాలు అంతిమంగా బోధించేవి.అందరికి అన్నీతెలుసు. అయినా మనం మూర్ఖత్వాన్ని వీడం. అదే మన దౌర్బల్యం. పుణ్య తిథులలో దైవదర్శనం చేసుకోవాలనుకోవడంలో తప్పు లేదు.రేపుఘనంగా జరగబోయే మహా కుంభమేళ ప్రశాంతంగా ఏ ప్రమాదాలు జరగకుండా ముగియాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ట్రాఫిక్ సమస్యలను తీర్చాలి

శేరిలింగంపల్లి మండలం,గోపంపల్లితండానుండి వట్టినాగులపల్లి వెళ్లే మార్గంలో ఎన్‌టిఆర్ నగర్ చౌరస్తాలో ప్రతి రోజు ఉదయం 7.0గంనుండి 11గం వరకు ట్రాఫిక్ ఇబ్బంది గా మారింది. ప్రతిరోజు పనికోసం ఎదురుచూసే అడ్డా కూలీలతో ప్రధాన రహదారి నిండిపోయి, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. ఈ మార్గం గుండా ప్రతిరోజు ఉదయం 8 గం నుండి 11గం వరకు ఎందరో సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్తులు, ఓఆర్‌ఆర్ ద్వారా విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు, వివిధ పాఠశాలలు, కళాశాలల బస్సులు, ఇతర అత్యవసర పనులపైవెళ్లేవారు ప్రయాణంచేస్తారు.ఎన్‌టిఆర్‌నగర్‌చౌరస్తా దాటటానికి సుమారు10ని. నుండి15ని. సమయం పడుతున్నది. విషయంలో హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీస్ విభాగం తగిన చర్యలు తీసుకోవాలి.

-ఎస్‌విఆర్. కృష్ణ ప్రసాద్ , గోపంపల్లి

### సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం

చిన్నారులే ఏజాతికైనా జాతిసంపద. అటువంటి చిన్నారుల కోసం ఆస్ట్రేలియా గట్టి నిర్ణయమే తీసుకుంది. 16 ఏళ్ల లోపుపిల్లలకు సోషల్‌మీడియా నిషేధించాలని సంకల్పించింది. విద్యార్థులు రోజూ గంటలకొద్దీ కాలాన్ని సోషల్ మీడియా వేదికలపై గడుపుతున్నారు. ఈప్రభావం విద్యార్థుల చదువులపైనే కాక ఆరోగ్యంపై కూడా పడుతుంది.

-సి. చంద్రశేఖర్, నెల్లూరు జిల్లా

### ప్రీ రీలీజ్ ఈవెంట్స్‌ని ఓ.టీ.టీకి ఇస్తే?

ఒక అభిమానికి సినిమాపై అభిమానం కంటే తన జీవితం, తన కుటుంబం ముఖ్యం. ఈ మధ్యన మన తెలుగు సినిమాల ప్రీరిలీజ్ ఈవెంట్లలలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఈవెంట్స్‌కి వెళ్లినప్పుడో లేక వచ్చేటప్పుడో అభిమానులు ప్రమాదాలకు గురవుతున్నారు.ఆతర్వాత ఆ హీరోగానీ, నిర్మాత గానీ బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వటం పరిపాటిగా జరుగుతుంది. అందుకే ఈ సినిమాల ప్రీ రీలీజ్ ఈవెంట్స్‌ని కూడా టాక్ షోలవలే చీఫ్ గెస్ట్‌లతో ముందే షూట్ చేసి ఓ.టీ.టీల్లో రీలీజ్ చెయ్యండి. దీని ద్వారా నిర్మాతకు ఈవెంట్స్ ఖర్చులు తగ్గి ఓ.టి.టీ ద్వారా నిర్మాత ఆదాయం పొందవచ్చు. పైగా మన సినిమా ఇండస్ట్రీకిచెడ్డపేరు తెస్తున్న ఇలాంటి ప్రమాదాలను కూడా నివారించవచ్చు. కావున తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఈ విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు, బస్సులు నడపాలి

తెలుగు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సంక్రాంతికి స్కూల్ పిల్లలకి, ఉద్యోగులకు వరుస సెలవురావడంతో పండుగకు పట్టణ ప్రాంతాలనుండి సొంతఊర్లకు ప్రయాణమైనారు.ఇప్పటికే బస్టాండ్, రైల్వే స్టేషన్లు జనాలతో రద్దీగా మారాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా రైలు బస్సులు నడపాలి. పండుగవేళ సురక్షితంగాఇంటికి చేరుకునేలా ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సమాచారాన్ని ప్రభుత్వాలకు అందించి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### ఆడపిల్లలు జాగ్రత్త

నేడు సోషల్ మీడియా విస్తృతంగా వ్యాప్తి చెందింది. ఫేస్‌బుక్ ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్ వాడకం అధికమైపోయింది. వీటివల్ల కొత్త స్నేహాలు,పరిచయాలు పెరిగిపోయాయి. మొదట్లో నమ్మకం కలిగించేలా ప్రవర్తిస్తూ తరువాత తమ అసలు రూపాన్ని చూపెడుతున్నారు.ముఖ్యంగా అబ్బాయిలు స్నేహం ముసుగులో ఫోటోలు సంపాదించి ఆపై అమ్మాయిలని వేధిస్తున్నారు, బెదిరిస్తున్నారు. కొందరుఅమ్మాయిలు మానసికక్షోభని అనుభవిస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు. కన్నవారికి శోకాన్ని మిగులుస్తున్నారు. ముందుజాగ్రత్తతో వ్యవహరించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భక్తులను బలిగొన్న పెద్దల నిర్వాకం!

**తిరుమల దేవునికి విఐపిల పోటు రానురాను పెరిగిపోతున్నదనేది కాదనలేనివాస్తవం.సామాన్య భక్తుల కంటే విఐపిల సేవలోనే తరిస్తున్నారనే విమర్శలు న్నాయి. మరొకపక్క టిక్కెట్ల మీద టిక్కెట్లు పెడుతూ దర్శ నాలను సామాన్యులకు దూరం చేస్తున్నారు. ప్రపంచంలోనే సంపన్నుడైన తిరుమల వెంకన్నకు నిధుల కొరత ఉన్నట్లు అంతా వ్యాపారంగా మార్చేస్తున్నారు. ముక్కోటి ఏకాదశి ఒకే రోజు ఉంటుంది. కానీ పదిరోజులపాటు ముక్కోటి ఏకాదశి పర్వ దినం దర్శనాలు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇది ఏ శాస్త్రంలోఉందో? ఆగమశాస్త్ర పండితులు దీనిని ఎలా అంగీకరించారో, ఆమోదముద్ర వేశారో అర్థంకాదు. శ్రీరంగంలో ముందు పది, వెనుకపది రోజులు ముక్కోటి ఏకాదశి పండుగ ఉన్నా ఆ సంప్రదాయ పద్ధతులు వేరు, తిరుమలలో వేరు.**

దామెర్ల సాయిబాబ

'నీ చేతన్ నాచేతన్ వరమడిగిన కుంతిచేతన్ వాసవి చేతన్, ధరచేతన్, శల్యుడిచేతన్, అరయంగా కర్ణుడీల్గే ఆరుగురిచేతన్" అన్నట్లు తిరుపతి వెంకన్న భక్తుల మరణాలకు కారకులెందరో, కారణాలెన్నెనో ఉన్నాయి. ఎవరి పాత్ర ఎంత? ఎవరెవరి నిర్లక్ష్యం పాలెంత? వంటి సందేహాలతో పాపం తమనెత్తిన పడకుండా నెట్టివేసేందుకు ఎవరి వంతు వారు ప్రయత్నం చేస్తున్నారు. తాము భక్తుల సేవలో తరిస్తున్నామని చెప్పుకుంటున్న పెద్దల మాటలు, చేష్టలు చూసి ఆదేవదేవుడే విస్తుపోతూ ఉండొచ్చు. పవిత్రమైన తిరుమల వెంకన్న సన్నిధిలో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలు, మోసాలు, భక్తులపాట్లు గూర్చి ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. తమకు పెద్ద పెద్ద సూట్లు, ఏసి గదులు, సౌకర్యాలు కావాలని భక్తులు కోరుకోవడం లేదు. చెట్లకిందైనా ఉంటాం, ఫుట్‌పాత్‌లమీదైనా ఉంటాం కానీ కన్నులారా ఏడుకొండల స్వామిని దర్శించుకొనే అవకాశం కల్పించండి చాలు అదే పదివేలని అభ్యర్థించే సామాన్య భక్తుల విజ్ఞప్తులను పట్టించుకునేవారే లేకుండాపోయారు. ప్రస్తుతం తిరుపతి వెంకన్నను ముక్కోటి పర్వదినాన దర్శించుకుందామని వచ్చిన భక్తుల్లో ఆరుగురు చనిపోగా, మరో నలభైమంది వరకుగాయపడ్డారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మరి కొందరు మంత్రులు హుటాహుటిన తిరుపతికి వచ్చి బాధితులను పరామర్శించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, కొందరు అధికారులపై చర్యలు తీసుకోవడం కొంతలో కొంత ఊరట. న్యాయవిచారణకు కూడా ముఖ్యమంత్రి ఆదేశించారు.న్యాయ విచారణతో ఏదో జరుగుతుందని, బాధ్యులపై చర్యలు తీసుకొని, మళ్లీ ఇటువంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా చూస్తారని నమ్మకం ఎవరికీలేదు. అయితే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధైర్యంగా తప్పు జరిగిందని, క్షమించ మని బహిరంగంగానే ప్రకటించడం ఆయన హుందాతనాన్నే స్పష్టం చేస్తున్నది. అంతేకాదు శుక్రవారం పిఠాపురంలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ జరిగిన సంఘటనకు బాధ్యత వహిస్తూ టిటిడి ఛైర్మన్, ఇఒ, జాయింట్ ఇఒలు, ధర్మకర్తలందరూ క్షమాపణ చెప్పాలని కోరారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం ఇది మొదటిది కాదు. ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా ఎన్నో జరిగాయి, జరుగుతున్నాయి. ఎంతోమంది అమాయ కులు ఇలాగే బలైపోయారు. విజయవాడలో గతంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఐదుగురు భక్తులను పరలోకానికి పయనం కట్టించారు.కృష్ణాపుష్కరాల సందర్భంలో వంతెన కూలి ఐదుగురు భక్తులు మరణించగా దానిపై విచారణకు ఆదేశించారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆనాటి పాలకులు హామీఇచ్చారు. ఆ చర్యలేమైనాయో, ఎవరిమీద చర్యలు తీసుకున్నారో కృష్ణమ్మ తల్లికే ఎరుక. ఆ తర్వాత తెలుగుదేశం కాలంలో గోదావరి పుష్కరాల సమయంలో కూడా తొక్కిసలాట జరిగి 27 మందికిపైగా మరణించగా గాయపడ్డారు.ఆనాడు కూడా ఇదేపరిస్థితి. విచారణ,దర్యాప్తు పేరుతో కాలం గడిపి చివరకు ఎవరిమీద చర్యలు తీసుకున్నారో గోదావరి తల్లికి కూడా తెలియకపోవచ్చు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టి పటిష్టమైన చర్యలు తీసుకుంటే మళ్లీమళ్లీ సంఘటనలు చోటు చేసుకునేవి కాదు.మొన్న బుధవారంసాయంత్రం ఏడుగంటల నుంచి తోపులాటలు మొదలయ్యాయి. జీవన కోన, బైరాగి పట్టెడ, శ్రీనివాసం, అలిపిరి తదితర నాలుగు ప్రాంతాల్లో తొక్కిసలాటలు మొదలయ్యాయని చెప్పవచ్చు.

## ఒక్క మాట

గురువారం ఉదయం నుండి టోకెన్లు ఇస్తామని టిటిడి ప్రకటించడంతో బుధవారం ఉదయం నుండే పెద్దఎత్తునభక్తులు తరలివచ్చారు. సాయంత్రానికే ఆ ప్రదేశాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీనివాసం సముదాయం వద్ద టోకెన్లు తీసుకునేందుకు వేచి ఉన్న భక్తుల్లో సేలంకు చెందిన మల్లిక అనే మహిళ తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆమె ఊపిరాడక అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో క్యూలైన్ నుంచి బయటకు తీసుకువచ్చిన ఆమె భర్త కృష్ణన్ ఆమెను అంబులెన్స్‌లో రూయాఆస్పత్రికి తరలించే సమయంలో ఆమె మార్గమధ్యంలోనే మృతిచెందింది. ఇక ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో బైరాగి పట్టెడలోని రామానాయుడు జెడ్పీఉన్నత పాఠశాలలో మళ్లీ తోపులాటలు చోటుచేసుకున్నాయి. ఈ తోపులాటలో కింద పడిపోయి అపస్మారక స్థితికిలోకి వెళ్లిన లావణ్యస్వాతిని బయటకు తీసుకువచ్చేక్రమంలో మెయిన్ గేట్‌తీయడంతో ఒక్కసారిగా తీవ్రస్థాయిలో తొక్కిసలాట జరిగింది. వెనుక ఉన్న చిన్నగేటు ద్వారా ఆ మహిళను బయటకు తీసుకువెళ్లి ఉంటే ఈపరిస్థితి వచ్చేది కాదంటున్నారు. కౌంటర్లవద్ద తాగునీరు, పాలు, అల్పాహారం లాంటి ఏర్పాట్లు చేయకపోవడం పెద్ద లోపంగానే చెప్పొచ్చు. ఉదయం నుంచి వారు ఆకలితో అలమటించి నీరసించిపోయినా క్యూలో నుంచి పక్కకు వెళ్లితే వెనుకబడిపోతామనే భయంతో అక్కడినుంచి కదలకపోవడంతో ముఖ్యంగా చంటి పిల్లలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు గంటల తరబడి వేచి ఉండడంతో నరకం అనుభవించారనే చెప్పొచ్చు. మహిళలకు కనీసం మొబైల్ టాయిలెట్లు కూడా ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. టిటిడికి నిధుల కొరతలేదు.దాదాపు పన్నెండువేల మందికిపైగా సిబ్బంది ఉన్నారు. ధర్మకర్తల మండలి ఉంది. ఎవరూ ఈ భక్తులను పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ముక్కోటి ఏకాదశి పండుగ ఏదో ఈ ఒక్క ఏడాది వచ్చేది కాదు. ఆకస్మికంగా వచ్చేది కూడా కాదు. ప్రతి సంవత్సరం వస్తున్నదే. అందుకే ఇది ఊహించని పరిణామం కాదు. మొత్తం పదిరోజులపాటు లక్షలాది మంది భక్తులు వస్తారన్నది భక్తులకు తెలియందికాదు. ఏర్పాట్లపై సమీక్షలు సమావేశాలకు కొదవలేదు. ఏకాదశి శ్రీవారికి అత్యంత ప్రీతి పాత్రమైన రోజు. ఉత్తరద్వారం ద్వారా ఆ దేవుణ్ని దర్శించుకోవాలన్న తపనతో, ఆర్తితో, భక్తితో ఆకాంక్షతో వచ్చేవారిని ఎన్ని కష్టాలకు గురిచేస్తున్నారో ఒక్కసారి పెద్దలు మనసు పెట్టి ఆలోచించాలి. అన్నింటికంటే మించి జరిగిన సంఘటనకు సంబంధించి అధికారుల మధ్య సమన్వయం లేదనేది స్పష్టంగాకనిపిస్తున్నది. టోకెన్ల కేంద్రాలకు భారీ ఎత్తున భక్తులు చేరుకున్న విషయం టిటిడి పెద్దలు తెలుసుకోలేదా? తెలిసినా నిర్లక్ష్యంచేశారా? టిటిడికే ప్రత్యే కంగా విజిలెన్స్ విభాగంఉంది. లెక్కకుమించిన పోలీసు బలగాన్ని మొహరించారు. అయినా ఎందుకు విఫలమయ్యారు. ఇక తిరుమల దేవునికి విఐపిల పోటు రానురాను పెరిగిపోతున్నదనేది కాదనలేనివాస్తవం.సామాన్య భక్తుల కంటే విఐపిల సేవలోనే తరిస్తున్నారనే విమర్శలు న్నాయి. మరొకపక్క టిక్కెట్ల మీద టిక్కెట్లు పెడుతూ దర్శనాలను సామాన్యులకు దూరం చేస్తున్నారు. ప్రపంచంలోనే సంపన్నుడైన తిరుమల వెంకన్నకు నిధుల కొరత ఉన్నట్లు అంతా వ్యాపారంగా మార్చేస్తున్నారు. ముక్కోటి ఏకాదశి ఒకే రోజు ఉంటుంది. కానీ పదిరోజులపాటు ముక్కోటి ఏకాదశి పర్వదినం దర్శనాలు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇది ఏ శాస్త్రంలో ఉందో? ఆగమశాస్త్ర పండితులు దీనిని ఎలాఅంగీకరించారో, ఆమోదముద్ర వేశారో అర్థంకాదు. శ్రీరంగంలో ముందు పది, వెనుకపది రోజులు ముక్కోటి ఏకాదశి పండుగ ఉన్నా ఆ సంప్రదాయ పద్ధతులు వేరు, తిరుమలలో వేరు. దీనికి తోడు టిటిడిలో అందులో గత నాలుగైదు నెలలుగా టిటిడి ఉన్నతాధికారుల మధ్యఉన్న అభిప్రాయ బేధాలతో మూడు గ్రూపులుగా విడిపోయాయనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. మొన్న ముఖ్యమంత్రి సమీక్షాసమా వేశంలో కూడా ఇవి బయటపడ్డట్టు వార్తలు వెలువడ్డాయి. సమన్వయలోపం స్పష్టంగా బయటపడుతున్నది. ముఖ్యంగా ఈవో కొంత మేరకు నీతిమంతుడయిన అధికారిగా పేరున్నా ఇలాంటి సంఘటనలతో ఆయన సమర్థత ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక పోలీస్ విభాగం అవసరానికి మించిన సిబ్బందిని నియమించినా వారితో సమర్థవంతంగా పని చేయించుకోలేకపోయారు. ఫలితంగా ఆరు నిండు ప్రాణాలు బలైపోయాయి. ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి జాగ్రత్తలు అవసరమో ఎలాంటి ఏర్పాట్లు చేయాలో గతంలో ఎలా చేసారో? అవన్నీ రికార్డు రూపంలో ఉన్నాయి. ఏదిఏమైనా ఈచావులకు తిలాపాపం తలాపిడి కెడు అన్నట్లు పాలకవర్గంతోపాటు పోలీసులు,టిటిడి అధికారులు బాధ్యులు కాకతప్పదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి సందర్భా లకు సంబంధించి నిర్దిష్టమైన ప్రణాళికలు తయారు చేసి వాటి అమలుకు త్రికరణ శుద్ధిగా, సమన్వయంతో పని చేయాలి. ●

# జైలు వ్యవస్థలో సంస్కరణలు అవసరం



డా.కోలాహలం రామ్ కిశోర్

నేరం అనేది చట్టాలను ఉల్లంఘించి వ్యక్తిగతులు లేదా సమూహాలు చేసే చర్యలు. ఇవి సమాజానికి లేదా ప్రభుత్వానికి హానికరమవుతాయి. చిన్న చట్టల ఉల్లంఘనల నుంచి ఘోర నేరాల వరకు, ప్రతి చర్యకు న్యాయబద్ధమైన పరిష్కారం అవసరం. నేరాల మూల కారణాలను అర్థం చేసుకోవడం,జైలు వ్యవస్థలను విశ్లేషించడం, అలాగే వాటి సంస్కరణలపై దృష్టి పెట్టడం ద్వారా సమాజాన్ని మరింత న్యాయసమ్మతమైనదిగా తీర్చిదిద్దవచ్చు. నేరాలకు పలు కారణాలున్నాయి. ఆర్థిక అసమానతలు, సామాజిక వివక్ష, పేదరికం, కుటుంబ సమస్యలు, మానసిక ఆరోగ్య సమస్యలు నేరాలకు కారణమవుతాయి. అవినీతి, బలహీన పాలన, ఇతర రాజకీయ, వ్యవస్థాపిత సమస్యలు కూడా దీనికి దోహదం చేస్తాయి. సమాజంలోని ఈ కారణాలను సమర్థవంతంగా పరిష్కరించగలిగితే, నేరాలను దాదాపు తగ్గించవచ్చు. భారతదేశంలో జైలు వ్యవస్థలు ప్రత్యేకమైన విధానాన్ని అనుసరిస్తాయి. సెంట్రల్ జైలు, జిల్లా జైలు, ఉపజిల్లా జైలు, ప్రత్యేక జైలు, ఓపెన్ జైలు వంటి వివిధ రకాలుగా విభజించబడిన జైళ్ల ఖైదీల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి. అయితే, జైళ్లలోని భద్రతా వ్యవస్థలు పకడ్బందీగా ఉండటం అనివార్యం. సీసీటీవీలు, బయోమెట్రిక్ సిస్టమ్లు, సాంకేతిక పరికరాల సహకారంతో భద్రత మెరుగవుతుంది. ఖైదీల వర్గీకరణ కూడా నేరాల తీవ్రత, వయస్సు, ఇతర అంశాల



ఆధారంగా నిర్వహించబడుతుంది. హింసాత్మక నేరస్తులు, ఆస్తినేరస్తులు, తెల్లకోటు నేరస్తులు, భయోద్భోధకులుగా వీరిని వర్గాలుగా విభజించవచ్చు. ఈ విభజన జైలు నిర్వహణకు, పునరావాసానికి అనుకూలంగా ఉంటుంది. అయితే, భారత దేశంలోని జైలు పరిస్థితులు చాలావరకు సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఎక్కువ జనసాంద్రత, పునరావాస కార్యక్రమాల లోపం, వైద్య సదుపాయాల కొరత వంటి సమస్యలు సాధారణంగా కనిపిస్తున్నాయి. సిబ్బంది ప్రవర్తనలో అవినీతి, హింస కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ఖైదీలు సాధారణంగా వారి జీవన పరిస్థితులు మెరుగుపర్చాలని, అలాగే న్యాయ సహాయం అందుబాటులో ఉండాలని కోరుకుంటున్నారు.సహఖైదీల ప్రవర్తన కూడా ఖైదీల జీవితంపై ప్రభావాన్ని చూపుతుంది. కొన్నిసార్లు ఇది మానసిక మద్దతు అందించినప్పటికీ, కొన్ని సందర్భాల్లో చెడు అలవాట్లు ఒత్తిడి పెంచుతుంది. ఖైదీల పునరావాసం కోసం, వారి చుట్టూ సానుకూల వాతావరణాన్ని కల్పించడం అత్యవసరం. జైలువ్యవస్థ సంస్కరణల కోసం కొన్ని ముఖ్యమైన సూచనలు ఉన్నాయి. ఆధునికీకరణ ద్వారా వసతులు మెరుగుపరచడం, వైద్య సేవలు, విద్యా అవకాశాలను పెంపొందించడం, సిబ్బందికి మానవ హక్కులపై శిక్షణ ఇవ్వడం, ఫిర్యాదుల పరిష్కారానికి స్వతంత్ర పర్యవేక్షణను ఏర్పాటు చేయడం ముఖ్యమైన మార్గాలు. ఈ చర్యలు జైలు వ్యవస్థను మరింత సౌకర్యవంతం చేస్తాయి. సమాజంలోని నేరాలు, వాటి మూలకారణాలు, జైలు వ్యవస్థల పనితీరుపై సరైన అవగాహన చర్యలు తీసుకుంటే, న్యాయం పునరావాసాన్ని సమతుల్యం చేయడం సాధ్యమవుతుంది. ఈ మార్గంలో వ్యవస్థల పునర్నిర్మాణం సమాజ పురోగతికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ●

# ఆర్థికాభివృద్ధిలో యువ వనరుల పాత్ర



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారిశాతం పెరగడంయువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని మునుముందుకు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశానిస్పృహలతో పనిపాటలేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతినిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లే కదా? యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి వారి శ్రమే అయితే శ్రమ ఒకటే సరిపోదు వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. అంతకుముందు అక్షరాస్యత తప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నారని బహుళ జాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవ దూరం కాదు. దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతి యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించిపోతున్నారు. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురికాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతోకాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీససంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడంలేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం,జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలనయువతకు అనుకూలమైన, కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతతో దేశం మెరిసిపోతుంది.ఎందుకనగా ఇంజనీరింగ్ పట్టభద్రుల కూడా సగానికిపైగా నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్పస్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మొత్తం శ్రామికులలో కేవలం 4.69శాతం మాత్రమే శ్రామికులకు ఎంతోకొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికులలో చైనాలో



24శాతం, అమెరికాలో 52శాతం, యునైటెడ్ కింగ్డమ్ 68 శాతం, జర్మనీలో 75శాతం, జపాన్‌లో 80శాతం, సౌత్ కొరియాలో 96శాతం శ్రామికులకు పూర్తినైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మన దేశంలో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులున్నారు. కావున మనదేశంలో శ్రామికుల నైపుణ్య శాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచ దేశాలలో ఎక్కువగా యువత ఉన్నదేశంమనది. 360 మిలియన్ల యువశక్తి దేశంలో ఉన్నదని అంచనా.మేక్ ఇన్ ఇండియా అచీవ్మెంట్ రిపోర్ట్‌ప్రకారం రాబోయే 20 సంవత్సరాలలో పారిశ్రామిక ప్రపంచంలో కార్మికశక్తినాలుగు శాతం తగ్గుతుండగా, మనదేశంలో మాత్రం 32శాతం పెరుగుతుందని అంచనా. మన జనాభా ఆర్థిక వ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68శాతం జనాభా దేశంలో 15సంవత్సరాల నుండి 64సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారి మూలాన శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మన దేశజనాభా 142.8 కోట్లు మందితో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్నాం. నేడు మొత్తం జనాభాలో 54 శాతం కంటే ఎక్కువ మంది 25 సంవత్సరాల లోపలవారే. 25శాతం జనాభా 14 సంవత్సరాలలోపు వారు. 18శాతం జనాభా పది సంవత్సరాల నుండి 19 సంవత్సరాల మధ్య వయసు వారు. 26 శాతం జనాభా 10 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల మధ్యవారే. కేవలం ఏడు శాతం జనాభా వారు మాత్రమే 65 సంవత్సరాల పైబడిన వారు. ఈ విధంగా మన జనాభా ఎక్కువ శ్రామిక శక్తిని కలిగి ఉన్నందున దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించ లేనందువలన ఉపాధిరంగంలో వీరిశాతం కేవలం జనాభాలో రెండుశాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాల అభివృద్ధి శిక్షణపొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ ఆవశ్యకత ఉన్నదని గమనించాలి.అప్పుడే మన దేశంమూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందగలదు. యునెస్కో లెక్కల ప్రకారం మన దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్ కోర్సులు చేస్తున్నవారు ప్రపంచంలోనే ఎక్కువ. సేవల రంగాలకు సంబంధించిన విద్యాసాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుంటున్నవారు మనదేశంలో 26 మిలియన్లు దాటారు తద్వారా దేశంలో ఎలక్ట్రానిక్స్ తదితర ఉత్పత్తులను చేయవచ్చును. అలా చేయకుండా మన ప్రభుత్వం ఈ వస్తువులను ఎక్కువగా విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. చైనా ఈ విషయంలో యువతకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి ఇలాంటి వస్తు ఉత్పత్తిని విరివిగా తయారు చేసి ప్రపంచ మార్కెట్లో తనదైన స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. మన మేకిన్ ఇండియా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మారింది. వాటి ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు పెట్టుబడులుపెడితే మానవ వనరులను ఉపయోగించుకుంటే నిరుద్యోగ సమస్య నిర్మూలించి వివిధ వస్తువులను ఉత్పత్తిని చేయవచ్చును. అప్పుడే యువతకు భవిత ఉంటుంది. జనాభా నిధిని మనం ఇప్పుడైనా దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలి. ●

## గీర్వాణీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు దండే గంగశేఖర్‌ని ఘనంగా సన్మానం

నంబులపూలకుంట, జనవరి 10 ప్రభాతవార్త



గీర్వాణీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు దండే గంగశేఖర్‌ని సన్మానిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గీర్వాణీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు దండే గంగశేఖర్‌ని ఘనంగా సన్మానించారు. గత 6 సంవత్సరాలుగా గీర్వాణీ స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ, వైద్య శిబిరాలు ఏర్పాటు తదితర సేవా కార్యక్రమాలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుబ్బిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ. చిన్న వయస్సులోనే సేవా దృక్పథంతో గీర్వాణీ స్వచ్ఛంద సేవా సంస్థని స్థాపించి తద్వారా సేవా కార్యక్రమాలు చేయడం గర్వించదగిన విషయమని ఆయనని కొనియాడారు. అలాగే యస్టీయు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు రామాంజులు యాదవ్ మాట్లాడుతూ.. దండే గంగశేఖర్‌ని ఆదర్శంగా తీసుకుని సమాజంలో తమవంతు బాధ్యతగా చేదోడువాదోడుగా మెలగాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గీర్వాణి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు దండే గంగశేఖర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళీ, రమణనాయక్, సందీప్, శివయ్య, గోవర్దన్ రెడ్డి, రహీం, రమణయ్య, వెంకటరమణారెడ్డి, షఫీ, ముషీర్ అహ్మద్, సుదర్శన్, గోపాల్, జో్యతి, వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక డంప్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

నంబులపూలకుంట, జనవరి 10 ప్రభాతవార్త



: ఇసుక డంప్‌ను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

మండల పరిధిలోని ఎర్రవంకవాండ్లపల్లి గ్రామ సమీపంలో నిల్వ ఉంచిన ఇసుక డంప్‌ను శుక్రవారం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కదిరి ఆర్డిఓ వివిఎస్ శర్మ కలిసి పరిశీలించారు. గత ప్రభుత్వంలో పిఎల్‌ఆర్ కంపెనీ పైపుల నిర్మాణం కొరకు ఇసుకను నిల్వ ఉంచారు. వారి పనులు ముగిసిన తర్వాత వందలాది టిప్పర్ల ఇసుక మిగలగా అలాగే వదిలి వెళ్లిపోయారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా లభిస్తుండటంతో అక్రమార్కులు భారిన పడకుండా ఇసుకను కాపాడాలని తహశీల్దారు దేవేంద్రనాయక్‌కు సూచించారు. అనంతరం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో విఆర్ఓ రఘు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు చార్జీల పెంపు ఖండిస్తూ జేడీఎస్ ప్రతిఘటన



డి.సి. కార్యాలయం వద్ద ప్రతిఘటన చేస్తున్న జేడీఎస్ కార్యకర్తలు

బళ్లారి, జనవరి10, ప్రభాతవార్త; రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా కేఎస్ ఆర్టీసీ బస్సు చార్జీలను 15 శాతం పెంచడాన్ని నిరసిస్తూ జనతాదళ్(ఎస్) పార్టీ కార్యకర్తలు నగరంలో ప్రతిఘటన చేపట్టారు. స్థానిక జేడీఎస్ కార్యాలయం నుంచి జిల్లాధికారి కార్యాలయం వరకు ర్యాలీ ప్రదర్శన చేపట్టి డి.సి. కార్యాలయానికి చేరుకుని ప్రతిఘటన జరిపిన కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన బస్ చార్జీలను తక్షణమే ఉప సంహరించుకోవాలని జిల్లా జేడీఎస్ అధ్యక్షులు మీనళ్లి తాయన్న డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ యోజనలకు డబ్బు సమీకరించేందుకు ప్రజలపై ఇటువంటి ఆర్థిక భారం మోపుతున్నదని, జన సామాన్యులపై ఇటువంటి చర్య అనాగరికమని ఆరోపించారు. సుభద్రంగా ఉన్న కర్ణాటక ఆర్థికతను నాశనం చేసే దిశలో ప్రభుత్వం నడుస్తున్నదని, ప్రయాణ ధరలను 15 శాతం పెంచి మోయలేని భారం ప్రజలపై మోపారని ఆక్రోశం వ్యక్తం చేశారు. గ్యారంటీ యోజనల కారణంగా ఆర్టీసీ సంస్థ దివాలా తీసే పరిస్థితిలో ఉన్నదని, ఇప్పటికే రాష్ట్ర రవాణా సంస్థకు రూ.2 వేల కోట్లు రుణం పొందేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి, ఆ నష్టాన్ని సరి చేసేందుకు బస్ చార్జీలను పెంచి పురుష ప్రయాణికుల నుంచి వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఒక చేత్తో ఇచ్చినట్లే ఇచ్చి మరొక చేయి నుంచి లాక్కునే ప్రయత్నం చేయడం ఇదేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వపు ఈ నిర్ణయం ప్రజా వ్యతిరేకంగా ఉన్నదని, నిరుపేదలకు విరుద్ధంగా ఉన్నదని, బస్ చార్జీల పెంపును జేడీఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సందర్భంలో ఏడీసీ మహమ్మద్‌జుబేరాకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంలో జేడీఎస్ పార్టీ నాయకులు రాజునాయక్, లక్ష్మీకాంతరెడ్డి, కురేకుప్ప సోమప్ప, హొన్నూరుస్వామి, మదిరె విజయ్‌కుమార్, రామాంజనేయులు, కిరణ్‌కుమార్, నీలా, జమీలా, ముత్తు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లీపుర మహాదేవతాత రథోత్సవం



అల్లీపుర మహాదేవతాత రథోత్సవ దృశ్యం

బళ్లారి, జనవరి10, ప్రభాతవార్త; నగరశివారులో గల అల్లీపుర గ్రామంలో వెలిసిన అవధూత మహాదేవతాత శ్రీమఠం వద్ద 37వ పుణ్యారాధన రథోత్సవం శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జరిగింది. తెల్లవారుజామున మఠంలో భక్తిశ్రద్ధలతో భక్తిశ్రద్ధలతో వీరగాసే నందికోలు, సమాల వాయిద్యాలతో గంగపూజ చేసిన ఆలయం అర్చకులు, ట్రస్టు సభ్యులు అనంతరం మడితేరులో మహాదేవతాత చిత్రపటం ఉంచి రథోత్సవం ప్రారంభించారు.

రథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని మడితేరును లాగారు. అనంతరం నూతనంగా నిర్మించిన అమావాస్య తేరును కూడా భక్తాదులు లాగడం కనిపించింది. ఇదే సందర్భంలో గత పది రోజులుగా జరిగిన గరగ శివయోగి మడివాళేశ్వర పురాణం మహామంగళ ప్రవచనం జరిగింది. అనంతరం 11 గంటల నుంచే ప్రసాదసేవ ప్రారంభం కాగా, సుమారు 30 వేల మందికి పైగా భక్తులు ఇందులో పాల్గొని ప్రసాదం స్వీకరించినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. గురువారం రాత్రి అల్లీపుర, కర్చేడు, శ్రీధర్‌గడ్డ, కొళగల్, సంగనకల్ గ్రామాలకు చెందిన భజన బృందాలచే రాత్రంతా భజన జరగడం విశేషం. బళ్లారి నగరంతోపాటు చుట్టుపక్కల గ్రామాల వేలాది మంది ప్రజలు రథోత్సవంలో పాల్గొన్నారు.

## గోకులం షెడ్ ప్రారంభోత్సవానికి పాల్గొంటున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్.

నల్లచెరువు, జనవరి 10 ప్రభాతవార్త:



నల్లచెరువు మండల పరిధిలోని కుంట్లపల్లి వారిపల్లి గ్రామంలో శనివారం గోకులం షెడ్డు ప్రారంభోత్సవానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొంటారని మండల కన్వీనర్ రాజశేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పల్లె పండుగ సంక్రాంతి సంబరాల వారోత్సవాల్లో భాగంగా కుంట్లపల్లివారిపల్లి గ్రామంలో గోకులం షెడ్డు ప్రారంబోత్సవాన్ని పాల్గొంటారని, కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, తెలుగు యువత, తెలుగు మహిళ, రైతులు ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## మండల జామియా మజీద్ నూతన కమిటి ఎన్నిక.

### జామియా మజీద్ ముత్తవల్లిగా జి.అలీసాబ్



జి.అలీసాబ్



:నూతనంగా ఎన్నుకోబడిన జామియా మసీదు సభ్యులు

నల్లచెరువు, జనవరి 10 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల కేంద్రంలోని పురాతన జామియా మజీద్ నూతన కమిటి ఎన్నిక కార్యక్రమాన్ని శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జామియా మజీద్ ముత్తవల్లిగా జి.అలీసాబ్ ఎంపికయ్యారు. వైస్ ముత్తవల్లిగా ఎస్. బాబు, కోశాధికారిగా ఎస్.సుబాహాన్‌లను ఎంపిక చేశారు. అనంతరం కమిటి సభ్యులను నియమించారు. ఇందులో భాగంగా జీ.రియాజ్‌బాషా, వి.హాసన్‌వల్లి, ఎస్.బావాజీ, ఎస్.గఫూర్, ఎస్. జిలాన్, వి.బాష, వి.రియాజ్, జి.హైదర్ వలీ, ఎస్.మధార్ వలి, బి.బాబు, ఆర్.అల్లావుద్దీన్‌లను కమిటి సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ మండలంలో జామియా మజీద్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. మండలంలోని ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 5పూటల నమాజ్ వదలకుండా మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మత పెద్దలు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్, చిన్న మౌలాలి తదితర జామియా మజీద్ జమాత్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య

ముదిగుబ్బ, జనవరి 10 ప్రభాతవార్త



మృతి చెందిన శివప్రసాద్

మండల కేంద్రమైన ముదిగుబ్బ ఎస్‌సి కాలనీలో నివాసం వుంటున్న శివప్రసాద్ (40) అనే వ్యక్తి గురువారం అర్ధరాత్రి తన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా వున్నాయి. శివప్రసాద్ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు వున్నారు. శివప్రసాద్ గత కొన్ని రోజులుగా ఏవోఏవో మాట్లాడుతున్నాడని నేను జీవ సమాధి అవుతానని నన్ను దేవుడు పిలుస్తున్నాడని పది రోజుల్లో ఆత్మహత్య చేసుకుని దేవుని చెంతకు చేరుతానని చుట్టుపక్కల వారితో అనేవాడన్నారు. తను రోజు గొర్రెలను మేపుతూ తోటి కాపరులతో ఇదే పదాలు చెప్పేవాడన్నారు. అయితే గురువారం రాత్రి భార్య వద్ద పడుకున్న శివప్రసాద్ అక్కడి నుండి లేచి పక్క గదిలోకి వెళ్లి రేకుల షెడ్డుకు వున్న పైపుకు తాడు బిగించి ఉరి వేసుకున్నాడు. అయితే అర్ధరాత్రి 12 గంటల తరువాత భార్య గమనించి తాడుకు వేలాడుతున్న శివప్రసాద్‌ను చూసి విషయాన్ని తన అత్తమామలకు తెలిపింది. అప్పటికే శివప్రసాద్ మృతి చెందినట్లు కనుగొన్నారు. ఉదయం పోలీసులకు సమాచారం అందించగా వారి సమక్షంలో వేలాడుతున్న శివప్రసాద్‌కు కిందకు దింపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు, భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తుమ్మలకొండ శ్రీవెంకటేశ్వరస్వామి సన్నిధిలో ముక్కోటి ఏకాదశి వేడుకలు





పూజల్లో పాల్గొన్న భక్తులు

అమడగూరు, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని తుమ్మలకొండ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు, ఆలయ కమిటీ చైర్మన్ చింతా శరత్‌కుమార్‌రెడ్డి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతికి వెళ్లలేని పక్షంలో ఇక్కడే తమ మొక్కులను తీర్చుకునేవారని తెలిపారు. ఇక్కడ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని దాతలు సహకరించాలని కోరారు. ప్రభుత్వం సహకరించి మంచినీటి సదుపాయంతో పాటు రహదారి ఏర్పాటు చేస్తే భక్తులు ఇక్కడికి ఎక్కువ మంది వచ్చేందుకు అవకాశం వుంటుందన్నారు. ఎక్కువ మంది సంతానం, పెళ్లిళ్లు కావాలని ముక్కుబడి కోసం భక్తులు వస్తుంటారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపిశెట్టి శ్రీనివాసులు, మేకల చలపతి, రామచంద్ర, గోపిశెట్టి రవి, హరి, ఓబిశెట్టి శ్రీనివాసులు, జక్కా శ్రీనివాసులు, మేకల శ్రీనివాసులు, ఇందుకూరి సురేందర్‌రెడ్డి, బిల్లూరి సరళమ్మ, ఈశ్వరయ్య, బంగారు వెంకటరమణ, అర్చకులు రమణ, ఆదినారాయణ, దేశాయి శ్రీనివాసులరెడ్డి, రమణరెడ్డి, మేకల కిరణ్, ఆదిమూర్తి, శంకర, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## గోవిందనామస్మరణతో పోటెత్తిన వైష్ణవాలయాలు

### - చింతలరాయున్ని దర్శించుకున్న జె.సి ఫ్యామిలీ

తాడిపత్రిటౌన్, జనవరి 10 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వైష్ణవాలయాలు శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల గోవిందనామస్మరణతో పోటెత్తాయి. ఇందులో భాగంగా పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామిని దర్శించుకునేందుకు తెల్లవారు జాము నుండే పెద్దఎత్తున భక్తులు బారులుతీరారు. ఉదయం అర్చకులు మురళిస్వామి సుప్రభాతసేవ, శ్రీవారికి అభిషేకాలు, అమ్మవారికి అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, జె.సి ఉమారెడ్డిలు స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వారికి అర్చకులు మురళిస్వామి స్వామివారి ప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు. ఆలయ కమిటీ వారు భక్తుల రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక దర్శనం టికెట్లను ప్రవేశపెట్టారు. అయినా కూడా భక్తుల రద్దీతో ఆలయం కిక్కిరిసిపోయింది. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని ఆలయ కమిటీ సభ్యులు దామోదర్‌దాస్, పరిశె చంద్రశేఖర్, చందు, తదితరులు బారికేడ్లు ఏర్పాటు చేసి తగిన సౌకర్యాలు కల్పించారు. ఆలయాన్ని పూలమాలలతో పాటు విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.



శ్రీచింతలరాయున్ని ఊరేగిస్తున్న దృశ్యం



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, జె.సి ఉమారెడ్డిలు

హాజరైన భక్తులకు ఆలయ కమిటీవారు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఉదయం శ్రీవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వ హించారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని ఆలయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గోకులం షెడ్లను ప్రారంభించిన ఇన్‌చార్జ్ ఎంపిడిఒ

యల్లనూరు, జనవరి 10 ప్రభాతవార్త



గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న ఎంపిడిఒ

మండలంలోని పాతపల్లి, జంగంపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను శుక్రవారం ఇన్‌చార్జ్ ఎంపిడిఒ వాసుదేవరెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మొత్తం మండల వ్యాప్తంగా 23 గోకులం షెడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. ఒక్కొక్క యూనిట్ ధర 2.30 లక్షలు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ షబ్బీర్‌బాష, టిఎలు జయరాం, ప్రతాప్ శీన, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## 21న మండల సర్వసభ్య సమావేశం

యల్లనూరు, జనవరి 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఈ నెల 21వతేదీ మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపిడిఒ వాసుదేవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని ఆయన తెలియచేశారు.

## ఆలూరుకోనలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

తాడిపత్రిరూరల్, జనవరి 10 ప్రభాతవార్త



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగ నాథ స్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

మండలంలోని శ్రీఆలూరుకోన రంగనాథస్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలు, పూలు, అరటిపిలకలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, అభిషేకం, తిరుప్పావైసేవాకాలంతో పాటు సహస్ర తులసిదళార్చన, నివేదన, శాత్తుమొరై, మహామంగళహారతి తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రీఆంజనేయ స్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు ఉదయమే తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. మండలంతో పాటు తాడిప త్రి పట్టణం, ఇతర ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ సిబ్బంది కాశీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## టార్గెట్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

తాడిపత్రిటౌన్, జనవరి 10 ప్రభాతవార్త



వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని యల్లనూరు రోడ్డులో వున్న టార్గెట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సంక్రాంతి పండుగ విశిష్ఠత తెలిపే విధంగా సంక్రాంతి పండుగ జరుపుకునే విధానాన్ని తెలిపే ఒదుకు హరిదా సు వేషదారణతో సంక్రాంతి ముగ్గులు గొబ్బెమ్మలు గంగిరెద్దు, సన్నాయితో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా టార్గెట్ స్కూల్ కరస్పాండెంట్ ఎ.జయచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జరుపుకునే తెలుగు పండుగల్లో సంక్రాంతి పండుగ ప్రత్యేకమని పండుగ విశిష్ఠతను విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ద లోటస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

తాడిపత్రిటౌన్, జనవరి 10 ప్రభాతవార్త



: వేడుకల్లో పాల్గొన్న పాఠశాల సిబ్బంది

పట్టణంలోని టైలర్స్ కాలనీలో వున్న ద లోటస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలు అందరూ పంచకట్టు చీరకట్టుతో తెలుగు తనం ఉట్టిపడేలా చక్కగా తయారై అందచందాల మధ్య హరిదాస్ గేయాల మధ్య రంగుల హరివిల్లుల మధ్య సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రవీణ, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ బాలు, అకాడమిక్ డైరెక్టర్ సురేష్, పల్లవి సంక్రాంతి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే సంజీవనగర్‌లోని ద లోటస్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ శిరీష, స్వాతి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు వారి తల్లిదండ్రుల చేత రేగుపళ్ళు, పూలు, నాణేలను పోయించి ఆశీర్వదించారు.

## వైకుంఠ ఏకాదశినాడు భక్తులతో కిటకిటలాడిన శ్రీవారి ఆలయాలు



సత్యనారాయణపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి విగ్రహానికి వివిధ రకాల పూలమాలలతో అలంకరించిన ప్పటి దృశ్యం

బళ్లారి, జనవరి10, ప్రభాతవార్త; వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారంనాడు నగరంలోని ఆయా ప్రాంతాల్లో గల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానాల్లో విశేష పూజలు జరిగాయి. ఉదయం 5;30 గంటల నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తాదులు పోటెత్తారు. ఉత్తర ద్వారం గుండా శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా దేవస్థానాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం కనిపించింది. స్థానిక సత్యనారాయణపేట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఉదయం నుంచే భక్తులు దర్శనార్థం క్యూలో నిలబడడం కనిపించింది. పటేల్ నగర్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలోనూ భక్తుల సందడి కనిపించింది. స్థానిక రామేశ్వరినగర్, సంగనకల్ తదితర చోట్ల గల వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

## కులగణాంకాలను పరిశీలించిన కౌన్సిలర్ మల్లికార్జున

తాడిపత్రిటౌన్, జనవరి 10 ప్రభాతవార్త



పరిశీలిస్తున్న దృశ్యం

పట్టణంలోని 30వవార్డు భగత్‌సింగ్‌నగర్‌లో ఎస్‌సి కుల గణన ప్రజల ఇంటి వద్దకు వెళ్లి కౌన్సిలర్ మల్లికార్జున పరిశీలించారు. కొన్ని చోట్ల కులాలు తప్పుగా నమోదు అయినందున సచివాలయం ఉద్యోగులకు తప్పకుండా ఎస్‌సి కుల గణన ఇంటి వద్దకు వెళ్లి చేయాలని ఆదేశించడం జరిగింది. ఎస్‌సి కులాల వారు ఎవరైనా రికార్డుల్లో తమ కులం పేరు తప్పుగా నమోదు అయి వుంటే సరి చేసుకోవాలని సూచించారు. అలాగే ఎస్‌సి కులం కాని వారు రికార్డుల్లో ఎస్‌సి కులంగా నమోదు అయి వుంటే అట్టి వారి వివరాలను అధికారులకు తెలపాలని ప్రజలను కోరారు.

## పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం, కొబ్బరినూనె పంపిణీ

తాడిపత్రిటౌన్, జనవరి 10 ప్రభాతవార్త



కార్మికులకు యూనిఫాం తదితర వాటిని అందచేస్తున్న కమీషనర్

తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న 80 మంది పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం, కొబ్బరినూనె, చెప్పులు, ఎలక్ట్రికల్ వర్కర్స్‌కు దుస్తులను మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, టిడిపి కౌన్సిలర్ల ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కార్మికులకు హెల్మెట్, భద్రతా పరికరాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి - సిపిఐ

పెద్దవడుగూరు, జనవరి 10 ప్రభాతవార్త



సచివాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

మండలంలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కిష్టిపాడు గ్రామ సచివాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వి.వెంకట రాముడుయాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇంటి స్థలం ఇస్తామని ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇస్తామని చెప్పడం జరిగిందని కావునా ఇసుక, ఇసుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా 5 లక్షల రూపాయలు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలారంగస్వామి, హుస్సేన్‌పీరా, రంగనాయకులు, నారాయణస్వామి, ఆదిరంగారెడ్డి, రంగస్వామి, రంగనాయకులు, రామాంజినేయులు, ఆదినారాయణ, అల్లాబకాష్, తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను నరికే సంస్కృతి వీడాలి

### -వెంకటశివుడుయాదవ్, ఆలం నరసానాయుడు

పుట్లూరు, జనవరి 10 ప్రభాతవార్త



నరికిన అరటితోటను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

పుట్లూరు మండలం కొండుగారికుంట గ్రామానికి చెందిన టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు తోటలోని వెయ్యికిపైగా అరటి చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు అక్కడకి వెళ్లి నరికివేసిన అరటిచెట్లను పరిశీలించారు. కన్నబిడ్డల్లా పెంచుకున్న అరటి చెట్లను నరికివేయడం చాలా దారుణమన్నారు. ఇలాంటి ఘాతుకానికి పాల్పడిన వారిని పోలీసులు కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలరంగయ్య, శ్రీరామరెడ్డి, శివశంకర్‌రెడ్డి, బాబు, కులశేఖర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శివరామయ్య, చంద్ర, పుట్లూరు మండల తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోకులం షెడ్డు పాడి రైతులకు వరం - ఎంపిడిఒ అలివేలమ్మ

పుట్లూరు, జనవరి 10 ప్రభాతవార్త



గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

పాడి రైతులకు గోకులం షెడ్లు ఓ వరమని ఎంపిడిఒ అలివేలమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకులం షెడ్లను పల్లె పండుగ వారోత్సవాల్లో భాగ ంగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పాడి రైతులకు షెడ్లు ఎంతో ఉపయోగకరంగా వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇసి విజయ్, టిఎలు వెంగళరెడ్డి, రామాంజులరెడ్డి, టిడిపి నాయకులు చెన్నారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శివనారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మునిరెడ్డి, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 10-01-2025 PM 10:31 Page 1



## అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్ పోస్టులకు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానం .. పిడి సుధా వరలక్ష్మి

### -ఈనెల 10 నుంచి 25వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోండి - పదవ తరగతి విద్యార్హత

**కొత్తచెరువు జనవరి 10 ప్రభాతవార్త.**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లాలో మొత్తం 12 ప్రాజెక్టుల్లో నాలుగు డివిజన్లో 10 అంగనవాడి కార్యకర్తలు, 06 మినీ అంగనవాడి కార్యకర్తలు, 64 అంగనవాడి హెల్పర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి ఈ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల ఈనెల 10వ తేదీ నుంచి జనవరి 25వ తేదీ లోపు సంబంధిత గ్రామవార్డ్సచివాలయాల్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ పిడి సుధావరలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు విద్యార్హతలు. పదవ తరగతి ఉత్తీర్ణత ఉండాలి, జూలై 1, 2024 సంవత్సరానికి 21సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలు లోపు వయస్సు ఉండాలి, స్థానిక వివాహిత మహిళలై ఉండాలి, స్థానికేతర అవివాహిత మహిళలు అనర్హులు, ధర్మవరం రెవిన్యూ డివిజన్లో పరిధిలో అంగనవాడి కార్యకర్త పోస్టులు 05, మినీ అంగన్వాడి కార్యకర్త 01, అంగన్వాడి హెల్పర్స్ 24 పోస్టులు ఖాళీగా ఉన్నాయి అలాగే పెనుగొండ రెవెన్యూ డివిజన్లో పరిధిలో అంగన్వాడి కార్యకర్తలు 03 పోస్టులు, మినీ అంగనవాడి 1 పోస్టు, అంగన్వాడి హెల్పర్స్ 24 పోస్టులు ఖాళీగా ఉన్నాయి, కదిరి రెవిన్యూ డివిజన్లో పరిధిలో .. అంగనవాడి కార్యకర్త 02 పోస్టులు, మినీ అంగన్వాడి కార్యకర్త 02 పోస్టులు కలవు, అంగన్వాడి హెల్పర్స్ 07 ఖాళీలు ఉన్నాయి, పుట్టపర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో అంగన్వాడి కార్యకర్త పోస్టులు ఖాళీ లేవు, మినీ అంగనవాడి 01 పోస్టు , అంగన్వాడి హెల్పర్స్ 09 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో మొత్తం పోస్టులు ఆయా రిజర్వేషన్లు అనుసరించి అంగన్వాడి పోస్టులు చేయ బడతాయని ఆమె తెలిపారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**గుడిబండ జనవరి 10 ప్రభాతవార్త:**



ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి

మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. అదేవిధంగా భక్తులు భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు మండలంలోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మర్రిమాకులపల్లి ఎస్సీ కాలనీవాసులకు ముంపు పరిహారం

### కృతజ్ఞతతోమంత్రి సత్యకుమార్ యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం

**తాడిమర్రి జనవరి10 ప్రభాతవార్త**

మండల పరిధి లోని మర్రిమాకులపల్లె ఎస్సీ కాలనీవాసులకు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం విషయంలో కూటమి ప్రభుత్వం చేసిన సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మంత్రి సత్యకుమార్ యాదవ్ చిత్రపటానికి ఎస్సీ కాలనీవాసులుపాలాభిషేకం చేశారు. గతఎన్నికల సమయం లో, చిత్రావతిజలాశయం నిర్మాణంతో తమ ఇళ్ళుకోల్పోయిన మర్రిమాకుల పల్లె వాసులు, వైసీపీ ప్రభుత్వం వారి సమస్యను పట్టించుకోకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయితే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత, ఒక్కో లబ్ధిదారునికి రూ. 10 లక్షల చొప్పున పరిహారం కింద డబ్బులు ప్రభుత్వం జమచేసింది. ఈ పరిణామంపై ఎస్సీ కాలనీవాసులు ముఖ్యంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ యొక్క సహకారాన్ని గుర్తించి, వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులుమరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గోకులం షెడ్డును ప్రారంభించిన తెదేపా నాయకులు



గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

**గుడిబండ జనవరి 10 ప్రభాతవార్త:**

మండలంలోని కదుపలయ్య పాళ్యం గ్రామంలో యశోద అనే మహిళా రైతుకు ప్రభుత్వం మంజూరు చేసిన గోకులం షెడ్డును తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప, మాజీ సర్పంచ్ శ్రీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కృషి చేస్తోందని, ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎపిఓ భార్గవి ఈసి లక్ష్మానాయక్,పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, టెక్నికల్ అసిస్టెంట్లు సతీష్, కాచికుంట వెంకటేష్, దాస్, తిరుమల గౌడ్, పవిత్ర, ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, తిమ్మారెడ్డి తెదేపా నాయకులు బూదిపల్లి జయరామప్ప,లక్ష్మినరసప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**అగళి, జనవరి 10 ప్రభాతవార్త**



స్వామిని అలంకరించిన దృశ్యం

అగళి మండలంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను భక్తులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వైష్ణవ దేవాలయాల్లో వేకువ జాము నుంచే అభిషేకాలు, ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. స్వామిపై కీర్తనలు పాడారు. వేకువ జాము నుంచే ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులు చేసుకున్నారు. అగళి రంగనాథస్వామి దేవాలయం, కన్యకా పరమేశ్వరి వెంకటేశ్వర స్వామి దేవాలయం, నర్సాంబూది రంగనాథస్వామి దేవాలయాల్లో ఉత్తర ద్వారాలను ఏర్పాటు చేశారు. భక్తులు భక్తి ప్రబత్తలతో పూజలు నిర్వహించిన అనంతరం ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఉత్తర ద్వార దర్శనం చేయడం మూలంగా అంతా మంచే జరుగుతుందని, సుభిక్షంగా ఉంటుందని భక్తుల విశ్వాసం. సాక్షాత్తు విష్ణుదేవుడు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారని, ముక్కోటి దేవతలు కూడా ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నాంటరు. విష్ణుదేవుడు వైకుంట ద్వార దర్శనం చేసుకున్న రోజును వైకుంఠ ఏకాదశి అని పిలుస్తారు. ఈ రోజు ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే చాలా పుణ్యమని భక్తుల విశ్వాసం.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**అమరాపురం జనవరి 10 ప్రబాతవార్త**

మండల కేంద్రమైన అమలాపురం నందు శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు మరియు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం శ్రీ వినాయక దేవాలయం నందు లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి విశేష పూజలు అభిషేకం అర్చనలు ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి దివ్యదర్శనాన్ని చేసుకున్నారు. అదేవిధంగా విశేష పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు డిప్యూటీ సీఎం ఫోటోలు అందజేత

### జనసేన మండల కన్వీనర్ బంగారు నాగేంద్ర

**కనగానపల్లి జనవరి 10 ప్రభాతవార్త**



తహసిల్దార్ జి.వి.ప్రసాద్‌కు ఫోటో అందజేస్తున్న జనసేన కన్వీనర్ బంగారు నాగేంద్ర

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఉండాలని ఉద్దేశంతో శుక్రవారం డీసీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలను జనసేన మండల కన్వీనర్ బంగారు నాగేంద్ర ఆయా కార్యాలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన మండల కన్వీనర్ బంగారు నాగేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు పవన్ కళ్యాణ్ కృషి చేశారని అలాగే ఉప ముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్ మంత్రిగా ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్నారని అలాంటి వ్యక్తి ఫోటో ఖచ్చితంగా ప్రతి కార్యాలయం ఉండాలనే ఉద్దేశంతోఫోటోలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన మండలనాయకులు శ్రీకాంత్,సుధాకర్, రాజ్‌కుమార్, చెన్నకేశవ, రాజు, భానుప్రకాష్ అంకె మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి..

**ధర్మవరం రూరల్ జనవరి 10 ప్రభాతవార్త**



ఖాళీగా ఉన్న పోస్టులను తెలుపుతున్న సిడిపిఓ లక్ష్మి

ధర్మవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న ఆంగన్వాడీ కార్యకర్త, హెల్పర్ల పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ లక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మవరం పట్టణంలోని రాజేంద్రనగర్4(ఓసి), రామనగర్3(ఎస్టీ) అంగన్వాడీ కేంద్రాలకు అంగన్వాడీ కార్యకర్తలుగా అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. హెల్పర్ల పోస్టులు ధర్మవరం పట్టణంలో సంజయ్ నగర్, దుర్గానగర్1(బీసీఇ), రామనగర్ 3(బీసీడి), రామనగర్7(ఓసి), మల్లేనిపలి (ఎస్సీ), సి.బత్తలపల్లి(ఎస్సీ)లోని అంగన్వాడీ కేంద్రాల్లో హెల్పర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 25వతేదిలోపు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతి పాస్ అయి ఉండాలని, 01.07.2024నాటికి 21 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల్లోపు వయసు ఉండాలని సూచించారు. స్థానికంగా వివాహిత మహిళ ఉండాలని తెలిపారు. అవివాహితులు అనర్హులన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు మీ పంచాయతీ లేదా వార్డు పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాలలో ఆన్లైన్ పద్ధతి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ సూచించారు.

## కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య

**చెన్నేకొత్తపల్లి, జనవరి, 10 ప్రభాతవార్త**



మృతుడు శ్రీకాంత్ రెడ్డి,

కడుపు నొప్పి భరించలేక యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన, చెన్నె కొత్తపల్లి, మండలం, ప్యాదిండి, గ్రామంలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల మేరకు చెన్నేకొత్తపల్లి, మండలం, ప్యాధిండి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి, వయసు: 45 సంవత్సరాలు, శ్రీ/o లింగారెడ్డి, అను వ్యక్తి, కడుపు నొప్పి భరించలేక, శుక్రవారం, తన ఇంటిలో పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా, కుటుంబ సభ్యులు గమనించి శ్రీకాంత్ రెడ్డిని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొని వచ్చి చికిత్స చేయించినారు, ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు అనంతపురం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించినాడు, శ్రీకాంత్ రెడ్డి ల్కీ్ప ఉద్యోగం చేస్తాడు. శ్రీకాంత్ రెడ్డి కి, ఏడు సంవత్సరాల, ఒక కొడుకు, భార్య, హేమలత, ఉన్నారు.

## గోకులం షెడ్లు సిసి రోడ్డు ప్రారంభోత్సవం

**అమరాపురం జనవరి 10 ప్రభాతవార్త**



గోకులం షెడ్లు ప్రారంభోత్సవ దృశ్యం

మండలంలోని నాగోనపల్లి పుల్లికుంట గ్రామాల్లో గోకులం షెడ్లు మరియు నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభోత్సవం చేశారు. నాగునపల్లి గ్రామం నందు పది లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు మరియు ఎంజారప్ప అనే రైతు 1.85 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డు ప్రారంభోత్సవాన్ని టిడిపి నాయకులు అధికారులు శుక్రవారం చేపట్టారు. పుల్లికుంట గ్రామంలో నరసింహమూర్తి అనే రైతు నిర్మించిన గోకులం షెడ్డు2.30 లక్షలు, మంజునాథ్ నిర్మించిన1.85 లక్షల గోకులం షెడ్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, టిడిపి మండల కన్వీనర్ గణేష్, సీనియర్ నాయకులు నరసింహమూర్తి శివ రుద్రప్ప విశ్వేశ్వర, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, నాగోనపల్లి మంజునాథ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్ మారుతి ప్రసాద్ దాదా పీర్ డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు మాజీ ఎంపిటిసి చంద్రప్ప చెరువు ప్రెసిడెంట్లు నరసింహమూర్తి గురు సిద్దప్ప పట్టణ అధ్యక్షుడు నాగరాజు బంగారప్ప శివలింగప్ప చంద్రశేఖర్ గౌడ్ రాజప్ప మద్దనకుంట ఎంజారప్ప నాగరాజు డీలర్ జయప్ప జిటి అనిల్ కుమార్ వివేక్ శకునప్ప జై జగదీష్ టెక్నికల్ అసిస్టెంట్లు హనుమంతరాయ మంజునాథ్ గంగప్ప లావణ్య ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రదీప్ రెడ్డి రంగారెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## గోకులాలు ప్రారంభం

**అగళి, జనవరి 10 ప్రభాతవార్త**



గోకులాల షెడ్లను ప్రారంభిస్తున్న జడ్పిటిసి

మండల పరిధిలోని మధూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును జడ్పిటిసి ఉ ఎ ె ు ష ప్రారంభించారు. ఇ న గ లా ం ు, ఆలూరు, కెంకెర, బ్యాడిగెర తదితర గ్రామాల్లో నిర్మించిన షెడ్లను జడ్పిటిసి ప్రారంభించారు. ప్రభుత్వం పేద రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశ్యంతో విరివిగా షెడ్లను మంజూరు చేసింది. సంక్రాంతి పండుగలోపు వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించుకుంది. ప్రభుత్వం సూచనల మేరకు నిర్మాణాలను పూర్తి చేశారు. ఒక్కో షెడ్డుకు 1.70 లక్షల నుంచి 2.30 లక్షల వరకు అంచనా వ్యయం నిర్ణయించారు. జాతీయ, గ్రామీణ, ఉపాధిహామీ పథకంలో భాగంగా వీటి నిర్మాణాలను చేపట్టారు. రైతులకు ఎంతో ఉపయోగకరం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మడకశిర యువత ఉపాధ్యక్షులు కెంచ యాదవ్, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి జయరామ్, క్లస్టర్ ఇన్చార్జ్ రంగ, మాజీ సర్పంచు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు..!

### - తెల్లవారుజాము నుంచే సందడి
### - ఉత్తర ద్వార దర్శనం కోసం ఏర్పాట్లు
### - ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన భక్తులు

**మడకశిర, జనవరి 10 ప్రభాతవార్త**



పట్టణంలో కోట శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సతీమణి సిద్ధ గంగమ్మ

మడకశిర పట్టణంలోని శ్రీ కోట వెంకటేశ్వర స్వామి, మండల పరిధిలోని కొత్తపాళ్యం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, భక్తరపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ అయ్యప్పస్వామి ఆలయాలలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో ఆధ్యాత్మికశోభ నెలకొంది. శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి కన్నుల పండువగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సతీమణి సిద్ధ గంగమ్మ,లు శ్రీ లక్ష్మివెంకటేశ్వరస్వామి ముక్కోటి వైకుంఠ ఏకాదశి పూజకార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్థానిక తడకల పల్లి క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామిని, మాజీ ఎమ్మెల్సీ సతిమని సిద్ధ గంగమ్మలు దర్శించుకున్నారు. పలు ఆలయలలో వైకుంఠ ద్వారంలో ఉన్న స్వామివారిని మండలంలోని పలు గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులుక్యూలైన్లు పాటించడంతో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కూడా అదేక్యూలైన్ ద్వారానేస్వామివారిని దర్శించుకున్నారు. ప్రధానంగా కొత్తపాళ్యం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత వివిధ రకాల పూలతో అలంకరించి భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కొత్తపాళ్యం శ్రీవెంకటేశ్వర స్వామి చైర్మన్ గోవిందరాజులు, మండలకన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ జైపాల్, బిజెపి నాయకుడు చంద్రశేఖర్‌ఖీక్లస్టర్ ఇంచార్జిలు నాగరాజు,నరేష్ కన్నా, కౌన్సిలర్ ఉమా శంకర్ ఖీ తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, నాయకులు కాపు రామాంజనేయులు,రవీంద్రారెడ్డి , రఘురాం, ఫోటో స్టూడియో నర్సెగౌడ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతోవైకుంఠ ఏకాదశి వేడుకలు

**తాడిమర్రి జనవరి 10 ప్రభాతవార్త.**

మండల వ్యాప్తంగా శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున నాలుగు గంటలనుండే భక్తులు ఆలయాలకు చేరుకొని ఉత్తరద్వారం గుండావెళ్లి దేవదేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రంలో వెలసిన లక్ష్మీ తారమ చెన్నకేశవ స్వామి ఆలయంలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం తో పాటు పురాతన రామాలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రంలో వెలసిన లక్ష్మి చెన్నకేశవస్వామి ప్రత్యేకపుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాలలో ముక్కోటి దేవతలు విష్ణు మూర్తిని దర్శించుకుంటారని ఆ శుభ ముహూర్తాన వైష్ణవాలయాలలో విష్ణు మూర్తిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడంవల్ల ముక్కోటి దేవతలను దర్శించుకున్నట్లేనని అందువల్ల సకల పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయనిభక్తుల ప్రగాఢ విశ్వాసం. అందువల్ల పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు తరలిరావడంతో ఆలయాలు కిటకిటలాడాయి. ఆలయాలకు తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా భక్తరపల్లి జిల్లడగుంట దేవాలయాలలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**మడకశిర జనవరి 10 ప్రభాతవార్త;**



స్వామి వార్ల రథయాత్రలో పాల్గొన్న అనంతరాజు దంపతులు




స్వామి వార్లను ఉత్తర ద్వారా దర్శనం చేసుకొన్న అనంతరాజు దంపతులు

మండల పరిధిలోని భక్తరపల్లి శ్రీలక్ష్మీ నరసంహస్వామి, జిల్లడగుంట శ్రీఆంజనే యస్వామి, భక్తరపల్లి శ్రీమహాలక్ష్మీ అమ్మ వార్ల దేవాలయలలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. రోళ్ల జడ్పిటీసి భక్తరపల్లి శ్రీమహాలక్ష్మీ దేవాలయ ఉపాధ్యక్షులు బి.అనంతరాజు సతీ సమేతంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా పూజలలో పాల్గొని స్వామి వార్లకు అమ్మవార్లకు ప్రత్యేకంగా పూజలను జరిపించారు. తెల్లవారుజామునుండే స్వామివార్లకు, అమ్మవారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకము, అలంకార నైవేద్యము పూజలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు స్వామి వార్ల ఉత్తర ద్వారా దివ్యదర్శనం అనంతరం మహామంగళహారతి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి, శ్రీఆంజనేయస్వామి, శ్రీమహాలక్ష్మీ అమ్మవార్ల దేవాలయాలు భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారి దర్శనం కోసం భక్తులు ఉదయం నుండి క్యూ లైన్‌లో నిలబడి స్వామి వార్లను దర్శనం చేసుకొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**మడకశిర జనవరి 10 ప్రభాతవార్త;**



ప్రత్యేక అలంకరణలో శ్రీవేంకటేశ్వరస్వామి



పూజలలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి చంద్రశేఖర్ గోవిందరాజు

మడకశిర నియోజకవర్గంలోని రోళ్ల మండలంలోని కొత్తపాళ్యంలో శ్రీదేవి శ్రీగోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోవిందరాజు ఘనంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వార్లకు అమ్మవార్లకు ప్రత్యేకంగా తెల్లవారుజాము 3గంటల నుండి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకము, ఆరాధన, అలంకార నైవేద్యము, శాత్తుమొరై పూజలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీవారి ప్రాకారోత్సవము అనంతరం ఉత్తర ద్వారా దివ్యదర్శనం మరియు మహామంగళహారతి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కొత్తపాళ్యం శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేకంగా పూజలను జరిపించి స్వామి వారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకొన్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోవిందరాజు గుండుమల తిప్పేస్వామిని ఘనంగా సన్మానించారు. బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ చం ద్రశేఖర్ స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకొన్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు ఆయన్ను ఘనంగా సన్మానించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారి దర్శనం కోసం భక్తులు ఉదయం నుండి క్యూ లైన్‌లో నిలబడి రాత్రి వరకు స్వామి వారిని దర్శనం చేసుకొన్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేశారు.

## ఉరవకొండలో పక్షం రోజులుగా ఆగిన నీటి సరఫరా..!

### -ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఆవరణంలో పగిలిన పైప్‌లైన్
### -మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు
### -పండుగల పూట నీటి కోసం అష్టకష్టాలు పడుతున్న ప్రజలు
### -ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తున్న అధికారులు



ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఆవరణంలో పగిలిన పైప్‌లైన్

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలో దాదాపు పక్షం రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఆవరణంలోని ప్రధాన పైప్‌లైన్ పగలిపోగా దానికి మరమ్మత్తులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించడంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అవలంభిస్తున్న నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారి అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీరు పుష్కలంగా ఉండగా సీపీడబ్ల్యూ స్కీమ్‌తోపాటు పీఏబీఆర్ నుండి కూడా ఉరవకొండకు నీటి పంపింగ్ జరుగుతుండగా ఇక్కడ పగిలిన పైప్‌లైన్‌కు మరమ్మతులు జరుగకపోవడంతో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా పరిస్థితి తయారైంది. ఒకవైపు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొండకు రాబోయే 30 సంవత్సరాలు తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తూ ఈనెల 1న జల్ జీవన్ మిషన్ నిధులు 21.54 కోట్ల రూపాయల వ్యయంతో ఉదిరిపికొండ నుండి ఉరవకొండకు ప్రత్యేక పైప్‌లైన్, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఆవరణంలో 4 లక్షల లీటర్ల సామర్థ్యంతో సంప్ నిర్మాణాలకు భూమిపూజ చేయగా పనులు దక్కించుకున్న నిర్మాణ సంస్థ వేగంగా పనులు కొనసాగిస్తోంది. ఇలాంటి సమయంలో పగిలిన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త**



పెన్నహోబిళంలో ఉత్తరద్వారంవద్ద స్వామివార్లను దర్శించుకొంటున్న భక్తులు



లక్ష్మినరసింహస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పుష్యమాసం వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఉత్తర ద్వారంవద్ద శ్రీదేవి భూదేవి సమేత సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు దర్శించుకున్న అనంతరం గర్భగుడిలో ప్రత్యేకమైన పూలతో విశేషాలంకరణలో దర్శనమిచ్చిన లక్ష్మినరసింహస్వామి వారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండే ఉత్తర ద్వార దర్శనానికి భక్తులకు అనుమతివ్వగా సాయంత్రం వరకు కూడా రద్దీ కనిపించింది. భక్తులకు ప్రసాదంతోపాటు అన్నదానం నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పెన్నహోబిళం అవుట్‌పోస్టు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన కమీషనర్

**గుంతకల్లు, జనవరి 10 ప్రభాతవార్త**



భోజన నాణ్యతను అడిగి తెలుసుకుంటున్న కమీషనర్ నయీమ్‌అహమ్మద్

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ను మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్ శ ు ్ర క ా ం ం పరిశీలించారు. టిఫెన్ చేయడానికి వచ్చిన ప్రజలతో మమేకమై నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఎంఇ లీలాకృష్ణప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎర్రిస్వామి వున్నారు.

## మారెమ్మ ఆలయ పూజల్లో సినీ నిర్మాత జిఎం సురేష్‌కు ఘనసన్మానం

**గోరంట్ల, జనవరి 10 ప్రభాతవార్త**



జిఎం సురేష్‌ను సన్మానిస్తున్న ఆలయ అర్చకులు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా గోరంట్ల మండలంలోని గుమ్మయ్యగారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీమారెమ్మ దేవాలయంలో దేవాస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీసత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ సోదరుడు సినీ నిర్మాత జిఎం సురేష్ హాజరై ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ అర్చకులు దేవాస్వామి సురేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, భజంత్రీ శంకర, సాగునీటి సంఘం అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, ముద్దుకృష్ణ, శేషు, తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల పరిష్కారంపై కార్మికుల దీక్షలు

**గుత్తి, జనవరి 10 ప్రభాతవార్త**



కార్మికులు దీక్షలు చేస్తున్న దృశ్యం

మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో పలువురు దీక్షబూనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఒ నెంబర్ 36 అమలు చేయాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, రిటైర్మెంట్ పరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. శిబిరంలో రాజా, మురళి, రాజ్‌కుమార్, రవిశంకర్, నరసింహ, సూరి, సుంకన్న, మహేష్, తదితరులు పాల్గొన్నారు. వీరికి సంఘీభావంగా సిఐటియు నాయకులు రామకృష్ణ, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎస్‌విజిఎంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు.



సంబరాలు నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 10 ప్రభాతవార్త:**
పట్టణంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలను అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి సంబరాలను బోగి మంటలతో ప్రిన్సిపాల్ డి.జయరామరెడ్డి ప్రారంభించారు. బోగి మంటల ముందు అధ్యాపకులు, విద్యార్థులు ఆటలు ఆడుతూ సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి పండుగలు కళాశాలలో విద్యార్థులు మరియు అధ్యాపకులు మధ్య ముందుగా జరుపుకోవడం, చదువుతోపాటు ఇలాంటి మన సంప్రదాయాలను విద్యార్థులకు తెలిసేలా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. మొదటి బహుమతి శ్రావణి, ద్వితీయ బహుమతి మౌనిక, తృతీయ బహుమతి సోనియా వీరికి బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.జయరామరెడ్డి ప్రధానం చేశారు. అనంతరం అధ్యాకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు చాలా ఆనందంగా ఆటపాటలతో గడిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేషయ్య, ఎన్ఎస్ఎస్ అదధికాంరి, పిఆర్ఓ డాక్టర్ శ్రీధర్, అధ్యాపకులు జోష్న, శైలజ, శ్యామ్, రవి, చాముండేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలి.. సిపిఐ డిమాండ్



తహాసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపడుతున్న సిపిఐ నాయకులు

**రాయదుర్గం రూరల్, జనవరి 10 ప్రభాతవార్త:**
అర్హులైన పేదలకు పట్టణాలోన్ల రెండు సెంట్లు, పల్లెలో మూడు సెంట్లు, గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.నాగార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని తహాసీల్దార్ కార్యాలయం ముందు పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని సిపిఐ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వం ఇంటి స్థలాలు లేనివారికి ఒక్కటింకాల్ సెంటు, ఒక సెంటు ఇచ్చిందని, అది కూడా అరకొరగా ఇచ్చి కేవలం గృహ నిర్మాణానికి రూ.1.80లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. గతంలో ఇచ్చిన ఆ సెంటు స్థలం, ఆ డబ్బు గృహ నిర్మాణఆనికి సరిపోకచాలా మంది కట్టుకోలేకపోయారన్నారు. కావున ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకలక్ష మూపై వేలు ఇంటి నిర్మాఆలు చేపట్టామని గొప్పలు చెప్పుకొందని, కానీ వాస్తవానికి 30వేల ఇల్లు కూడా ఇచ్చిన పాపాన పోలేదని, పాలక ప్రభుత్వ లోపం వల్ల అర్హులైన ఇంటి స్థలాలు ఇల్లు లేని నిరుపేదలు అద్దె ఇండ్లలో గుడిసెల్లో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు గృహ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇచ్చి, రెండు సెంట్లు స్థలాలు ఇస్తామని చెప్పాడని, కావున చెప్పిన మాట ప్రకారం ఇప్పుడు గృహ నిర్మాణానికి కావాల్సిన వస్తువులను పెరిగాయని, ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం తాలుకా కార్యదర్శి తిప్పేస్వామి, సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న, నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు ఆంజినేయులు, సిపిఐ నాయకులు డి.మారెన్న, గంగారాం, వెంకటేశులు, షేక్ ఫీరా, తేజ, మాంతేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రైడే పాటిద్దాం.. దోమల ద్వారా వచ్చు వ్యాధులను అరికడద్దాం.

**రాయదుర్గం, జనవరి 10 ప్రభాతవార్త:**



అవగాహన కల్పిస్తున్న కెంచె లక్ష్మీనారాయణ

ప్రతి శుక్రవారం విధిగా ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని అప్పుడే దోమ కాటువల్ల వచ్చే ప్రాణాంతక వ్యాధులను అరికట్టవచ్చని ఆరోగ్య విద్యాబోధకులు లక్ష్మీనారాయణ, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్‌లు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 11వ వార్డు వడ్డే ఏరియా, స్వచ్ఛ రాయదుర్గం స్వచ్ఛ రాయదుర్గంలో భాగంగా వారు దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి వాటిని నిర్వీర్యం చేయుట ద్వారా దోమకాటు ద్వారా సంభవించే వ్యాధులు మలేరియా, డెంగూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వంటి వ్యాధులు రాకుండా కాపాడు కోవచ్చునని పిలుపునిచ్చారు. దోమలు వృధి చెందకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని, డ్రైడే పాటించు విధానాములు తెలిపారు. ఇంటిలోపల, బయట నిలఉన్న నీటిలో దోమ గ్రుడ్లు పెడుతాయని, దోమ గుడ్ల నుండి లార్వా, లార్వా నుండి దోమగా మారుటకు 8రోజుల సమయం పడుతుందని, కావున లార్వా దోమగా మారక ముందే 7వ రోజున నీరు నిల్వ ఉంచిన తొట్లు, బాసలు, డ్రమ్ములు, మొదలైన వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయపీచుతో బాగా సుభ్రపరచి గంట సేపు ఆరబెట్టిన తర్వాత నీటిని నింపుకొనవలని, ఇది ఖర్చులేని పని అని, ఫ్రైడే డ్రైడే ద్వారా దోమలను నూరు శాతం నిర్మూలించవచ్చునని వివరించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రంగా ఉంచుకోవాలని, బహిరంగ మల విసర్జన చేయరాదని సూచించారు. ఆడపిల్ల ఆయిన, మగ పిల్లవాడు అయిన ప్రతి ఒక్కరూ ఒకటేనని లింగ వివక్షత కూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శాంతకుమారి, ఆరోగ్య కార్యదర్శి ప్రమీల, సరోజ, నళిని, శోభ మరియు ఆశా వర్కర్లు శ్రీలత, పద్మావతి, యశోద, భాగ్యమ్మ, అంజినమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి సిడిపిఓ శాంతలక్ష్మి

**గుడిబండ జనవరి 10 ప్రభాతవార్త:**
గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అమరాపురం, గుడిబండ మండలాలలోని కె.గొల్లహట్టి,కనకనపల్లి, మోరబాగలు 2,తిమ్మలాపురం అంగనవాడి ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఓ శాంతలక్ష్మి తెలిపారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని,వివాహమై స్థానికులుగా ఉండాలని,వయస్సు 21 నుండి 35 సంవత్సరాలు కలిగి ఉండాలని,ప్రభుత్వ నియమాల ప్రకారం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ధర్మవరం రూరల్ జనవరి 10 ప్రభాతవార్త**
పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యంగా ముందుకు వెళుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు జయసింహ తెలియజేశారు. శుక్రవారం సాంస్కృతి మండలి న్నయదు శుక్రవారం ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆపరేషన్ల వైద్య శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రిబెంగళూరుఅందత్వ నివారణ సంస్థ అనంతపురం జిల్లా వారి సహకారంతో క్యాంపు దాతలుగా సింగం రెడ్డి వెంకట లక్ష్మమ్మ, సింగం రెడ్డి రామిరెడ్డిరిటైర్డ్ టీచర్, కోడలు సింగం రెడ్డి మమత, కుమారుడు సింగం రెడ్డి వెంకటరామిరెడ్డి వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. క్యాంపు చైర్మన్ గా విజయభాస్కర్ వ్యవహరిస్తారని ఉచిత కంటి శిబిరానికి వచ్చువారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డులతో ఏదేని ఒకటి రెండు జిరాక్స్ కాపీలతో, మూడు ఫోటోలతో రావాలని తెలిపారు ఎంపికైన వారికి ఉచిత రవాణా సౌకర్యంతో పాటు ఉచిత వసతి కల్పించి అనుభవజ్ఞులైన కంటి వైద్య నిపుణులతో కళ్ళలో ఉచిత లెన్స్ అమర్చబడునని ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచిత అద్దాలు అందిస్తామన్నారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరమును పట్టణ, గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగభూషణ, సుదర్శన్ గుప్తా లయన్స్ క్లబ్ సభ్యులు కృష్ణమూర్తి, కొండయ్య, సత్రశాల ప్రసన్నకుమార్, శివయ్య, గట్టు హరినాథ్, రత్నశేఖర్ రెడ్డి,రమేష్ బాబు, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యురాలు అంబికా, శుక్లాదేవి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జడ్పిటిసి

**అగళి, జనవరి 10 ప్రభాతవార్త**



వ్యాక్సినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పిటిసి

మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు నిర్వహించిన వ్యాక్సినేషన్ కేంద్రాన్ని జడ్పిటిసి ఉమేష్ పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల గురించి మలేరియా, టైఫాయిడ్,డెంగ్యూ నూతన వైరస్‌ల గురించి అవగాహన కల్పించారు.

# పావగడ హెల్ప్ సొసైటీ, సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**పావగడ, జనవరి 10 ప్రభాతవార్త**



హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశికిరణ్

పావగడ పట్టణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 12వ తేదిన శ్రీనివాస నగర్‌లో సాయిబాబా దేవస్థానం ముందర హెల్ప్ సొసైటీ, సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశికిరణ్ ఓ ప్రకటనలో తెలిపారు. ముగ్గుల పోటీలో పాల్గొనే వారు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటలలోపు తాము పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ముగ్గుల పోటీలో విజేతలకు ప్రథమ బహుపతి 5 వేల ఒక్క రూపాయి బహుకరించనున్నట్లు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ఉరవకొండ, ఇంద్రావతి, చిన్నముష్టూరులో పశువుల పాకలు ప్రారంభోత్సవం

**-హాజరైన ఎంపీపీ ఎం.నరసింహులు, ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్**

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త**



ఇంద్రావతి గ్రామంలో పశువుల పాకను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్

ఉరవకొండ పట్టణంతోపాటు మండల పరిధిలోని ఇంద్రావతి, చిన్నముష్టూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో నూతనంగా నిర్మించిన పశువుల పాకల ప్రారంభోత్సవాలు శుక్రవారం అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఎం.నరసింహులు, ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్, ఈఓఆర్‌డీ ఎం.సతీష్‌కుమార్, ఉపాధిహామీ ఏపీఓ బి.విమల స్థానిక ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీల నాయకులు హాజరైన లబ్దిదారులతో కలిసి పశువుల పాకలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వ్యవసాయంతోపాటు పాడి పశు సంపదను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఒక్కో పశువుల పాకకు 2.30 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించడం జరిగిందన్నారు. ఇందులో 90శాతం రాయితీ కాగా 10శాతం రైతు వాటా ఉంటుందన్నారు. పశువుల పాకలు రైతులకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, పంచాయతీ కార్యదర్శులు ఎ.గౌస్‌సాహెబ్, ఎ.వి.రమణకుమార్, ఇంద్రావతి మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్, టీడీపీ సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద, నర్రా కేశన్న, వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, ఎం.రామాంజినేయులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ డివిజినల్ సభ్యులు కౌకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# నెరమెట్ల గ్రామంలో పప్పుశెనగ పంట కోత ప్రయోగాలు



నెరమెట్ల గ్రామంలో పప్పుశెనగ పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంలో శుక్రవారం పప్పుశెనగ పంట కోత ప్రయోగం నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళా రైతులు ఎం.లక్ష్మికు చెందిన పొలంలో 5 ఇన్‌టు 5 మీటర్ల వ్యాసార్థంలో పంటను తొలగించి దిగుబడిని లెక్కించగా 2,160 గ్రాములు, కె.లలిత అనే రైతు పొలంలో 1,800 గ్రాములు, ఆర్.విజయలక్ష్మి రైతు పొలంలో 1,910 గ్రాములు దిగుబడి వచ్చింది. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి, ఏఎస్ఓ హైమావతి, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

# కొనకొండ్లలో నివాసగృహంలో చోరీ

**-2.5 తులాల బంగారం, వెండి బ్రాస్లెట్లు, రూ.18వేల నగదు అపహరణ**

**-ఇంటి యజమాని తీర్థయాత్రలకు వెళ్లగా చోరీకు పాల్పడిన దొంగలు**

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త**



బీరువా తెరిచిన దృశ్యం, ఇంటి తాళం బద్దలుకొట్టి పడేసిన దృశ్యం

ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని మస్తానమ్మ అనే వృద్ధురాలి ఇంట్లో చోరీ జరిగింది. ఇంటి యజమాని మస్తానమ్మ 3 రోజుల క్రితం తీర్థయాత్రలకు వెళ్లగా దాన్ని అదునుగా చేసుకున్న దొంగలు ఇంటి తాళం బద్దలుకొట్టి లోపలికి ప్రవేశించి బీరువా తెరిచి అందులోని 2 లక్షల రూపాయల విలువగల 2.5 తులాల బరువుగల రెండు జతల బంగారు కమ్మలు, లాకెట్‌లతోపాటు 10వేల రూపాయలు విలువైన రెండు వెండి బ్రాస్లెట్లు, 18వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో శుక్రవారం స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆరా తీశారు. ఇంటి యజమానైన వృద్ధురాలు మస్తానమ్మ కొడుకు, గుంతకల్లులో పీఈటీ పనిచేస్తున్న రాజశేఖర్ చోరీపై పోలీసులకు పిర్యాదు చేశారు.

# వజ్రకరూరు, రూపానాయక్ తండాలో పశువుల పాకల ప్రారంభోత్సవాలు

**-హాజరైన సర్పంచ్ మోనాలిసా, టీడీపీ మండల కన్వీనర్ ఎన్.వెంకటేశ్వర్లు**



రూపానాయక్ తండాలో పశువుల పాకను ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న టీడీపీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేశ్వర్లు

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త**
వజ్రకరూరు మండల కేంద్రంతోపాటు రూపానాయక్ తండా (వెంకటాంపల్లి పెద్దతండా) గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నూతనంగా నిర్మించిన పశువుల పాకలను శుక్రవారం ప్రారంభించారు. వజ్రకరూరులో నిర్మించి పశువుల పాకలను సర్పంచ్ మోనాలిసా ప్రారంభించగా రూపానాయక్ తండాలోని పశువుల పాకను టీడీపీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 6, 4 పశువులకు సరిపడేలా పాకలను కేవలం 10శాతం రైతుల వాటాలో ఒక్కొక్కటి 2.30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ రూపానాయక్ తండాలో జరిగిన కార్యక్రమంలో బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్, మాజీ జెడ్పీటీసీ తులసీదాస్ నాయక్, ఉపాధిహామీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండలో భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పర్వదినం

**-వైష్ణవాలయాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగిన ఉత్తర ద్వార దర్శనాలు**



ప్రత్యేకాలంకరణలో వెంకటేశ్వరస్వామి, లక్ష్మి అమ్మవార్ల మూలవిరాట్‌లు

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త**
స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదినం శుక్రవారం పట్టణంలోని 10వ వార్డు



వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం వద్ద భక్తులు

భద్రప్ప బావివద్దగల పురాతన లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధల నడుమ జరిగింది. ఆలయంలో తెల్లవారుజామున 5 గంటలకు స్థానిక మార్కేండేయస్వామి ఆలయం నుండి మేళతాళాలతో కాకడ హారతి ఊరేగింపు, ఉత్తర వైకుంఠ ద్వారా దర్శన కార్యక్రమం కొనసాగింది. అనంతరం సుప్రభాత సేవలో భక్తులచే క్షీరాభిషేకం జరుగగా అనంతరం లక్ష్మి వెంకటేశ్వర స్వామివారికి పంచామృత, గంధాభిషేకాలు కొనసాగాయి. స్థానిక బ్రాహ్మణ వీధిలోని పాండురంగస్వామి, వీరశైవ నగర్‌లోని విఠల్ రుక్మిణీ ఆలయం, జాతీయ రహదారికి పక్కనగల గోపాలకృష్ణుని ఆలయంలో ఉత్తరద్వారా దర్శనం ఏర్పాటు చేశారు. ఆయా ఆలయాలకు తెల్లవారుజాము నుండే భక్తుల తాకిడి అధికంగా కనిపించగా రాత్రి వరకు రద్దీ కొనసాగింది. ఉదయం సుప్రభాతసేవ మొదలు విశేష అలంకరణలు, పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివార్లను దర్శించుకోవడానికి వందలాది మంది భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండటం కనిపించింది. మధ్యాన్నం ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి.

# రాయదుర్గం పాలిటెక్నిక్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు

**రాయదుర్గం, జనవరి 10 ప్రభాతవార్త:**



ప్రాజెక్టును పరిశీలించిన నారా లోకేష్

రాయదుర్గం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ ఫెస్ట్ 2024-25 పోటీలో ప్రతిభ కనబరిచి మంత్రి నారా లోకేష్ ప్రశంసలు అందుకున్నారని కళాశాల ప్రన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. కళాశాల నుండి ఎంపికైన రెండు ప్రాజెక్టులు నారా లోకేష్‌ను ఆకట్టుకున్నందున ప్రభుత్వం తరపున ఈ ప్రాజెక్టు ఐడియాలకు ప్రోత్సాహం అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రాజెక్టుల రూపకల్పనకు ముఖ్య కారణమైన కళాశాల లెక్చరర్స్ మరియు ప్రాజెక్టు మెంటర్స్ ఎల్.హర్ష, అలీషా కలాం మంరియు షేక్ షబానా ను ఆయన అబినందించారు. అత్యంత ప్రతిభ కనబరిచి విద్యార్థులు గెలుచుకున్న రూ.10,000 బహుమతిని వారి చేతికి అంతజేశారు.

# మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**గుంతకల్లు, జనవరి 10 ప్రభాతవార్త**
తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం వెళ్లి తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్పగిరి లక్ష్మీనారాయణ, గాలి మల్లికార్జున, ఆలం నవాజ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణాధ్యక్షులు మహేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ టిటిడి అధికారుల నిర్లక్ష్యం కారణంగానే భక్తులు మృతి చెందారని ఆరోపించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి టోకెన్ల కోసం వెళ్లిన భక్తులు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి మృతుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రహంతుల్లా, ఫిరోజ్‌ఖాన్, నబీరసూల్, సువర్ణ, రామచంద్ర, తాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఆఫీసర్ ఏ.తారక్‌నాథ్ బదిలీ

**గుంతకల్లు, జనవరి 10 ప్రభాతవార్త**
గుంతకల్లు మున్సిపాలిటీ రెవెన్యూ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఏ.తారక్‌నాథ్‌ను కోనసీమ జిల్లా అమలాపురం మున్సిపాలిటీకి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024 నవంబర్ 11న ఆయన ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. కేవలం 2 నెలలు మాత్రమే పనిచేసిన ఆయనను బదిలీ చేయడం గమనార్హం.

# ప్రభుత్వాసుపత్రిలో రోడ్ల నిర్మాణం



ఆసుపత్రిలో రోడ్లు నిర్మిస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 10 ప్రభాతవార్త**
గుత్తి పట్టణ ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో రోగుల సౌకర్యార్థం మౌళిక వసతుల కల్పనకై నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. ఏపి వైద్య విధాన పరిషత్ 27 లక్షల రూపాయల మేర నిధులను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సిమెంట్ రోడ్లు, అప్రోచ్ రోడ్లు, డ్రైనేజీలను నిర్మిస్తున్నారు. నాణ్యతలో ఎలాంటి రాజీలేకుండా నిర్మాణాలను కొనసాగే విధంగా పర్యవేక్షిస్తున్నామని వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప తెలిపారు.

# దైవదర్శనంలో దేవాలయం ఛైర్మెన్

**డి.హీరేహాళ్, జనవరి 10 ప్రభాతవార్త:**
రాయదుర్గం పట్టణంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ ఛైర్మెన్ గాజుల వెంకటేశులు స్వామివారిని దర్శించుకున్నారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని రాయదుర్గం పట్టణ భక్తులతో పాటు ఇతర మండలాల భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఆయన దేవాదాయశాఖ ఈఓ నరసింహారెడ్డి, సిబ్బందితో కలిసి భక్తులు దర్శనం చేసుకునేందుకు సౌకర్యాలు కల్పించారు. తదితర ప్రాంతాల నుండి ఉత్తర ద్వార దర్శనం కోసం వచ్చిన భక్తులు వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లో ఎలాంటి ఇబ్బందులు చోటుచేసుకోకుండా ఆయన పర్యావేక్షణ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు స్వామివారి దర్శనం కోసం అన్ని ఉత్తర ద్వార సౌకర్యం కల్పించి భక్తులకు అర్చకుల ద్వారా తీర్థప్రసాదాలు పంచారు.



ముక్కోటి ఏకాదశి సందర్భంగా దర్శనం చేసుకొంటున్న ఛైర్మెన్ వెంకటేశులు

# నేటి యువతరానికి ఆదర్శప్రాయులు స్వామి వివేకానంద

**-గవిమఠం సంస్థానం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి**

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వివేకానందును జయంతి**

**ఉరవకొండ, జనవరి 10 ప్రభాతవార్త**
స్వామి వివేకానంద నేటి యువతరానికి ఆదర్శప్రాయులని ప్రసిద్ధ గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్ర స్వామి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి



ప్రతిభావంతులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి



కళాశాల ముందు భోగి మంటలు వేస్తున్న దృశ్యం

వేడుకలు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రామకృష్ణ అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను, సనాతన ధర్మాన్ని పరిరక్షణ, అభివృద్ధి కోసం స్వామి వివేకానంద ఎంతో కృషి చేశారన్నారు. గురుశిష్యుల బంధం ఎలా ఉండాలో తెలియజేసి విద్యార్థులు తమ లక్ష్యాలను నెరవేర్చుకోవడం కోసం అహర్నిశలు కృషి చేయాలని బోధించారన్నారు. యువత ముఖ్యంగా నైతిక విలువలను, భారతీయ నాగరికతను పెంపొందించడం కోసం ప్రయత్నం చేయాలని, పోరాట స్ఫూర్తిని కలిగి నూతన ఆలోచనలతో భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వివరించారు. వివేకానందుని గూర్చి నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి.వెంకటరాముడు, ఎం.పరమేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**అట్టహాసంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు :** కాగా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కళాశాల ఆవరణంలో భోగి మంటలు వేసి అందులో నిరుపయోగమైన వస్తువులను తగలబెట్టారు. మూడు రోజులపాటు జరిగే భోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.

# బలహీనంగా టీమిండియా



## వేధిస్తున్న బౌలర్ల కొరత

### ఎడమ చేతి పేసర్ లేకపోవడం, స్పిన్ విభాగంలోనూ లోటు

**న్యూఢిల్లీ:** భారత జట్టు ఇటీవల కాలంలో ఎప్పుడూ లేనంతగా బలహీనంగా కనబడుతోంది. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో పాటు, పదేండ్ల తర్వాత బోర్డర్ గవా స్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియాకు అప్పగించిన సిరీస్‌లలో ఓటములకు బ్యాటింగ్ వైఫల్యమే అని చెబుతున్నప్పటికీ, బుమ్రాను మినహాయిస్తే ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించిన, కనీసం భయపెట్టిన బౌలర్ లేకపోవడంవిశేషం. ఆసీస్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇది కొట్టొచ్చినట్టు కనిపించింది. బ్యాటింగ్‌లో ఎంతోమంది మెరికల్లాంటి ఆటగాళ్లు వస్తున్నా, బౌలింగ్‌లో మాత్రం ఆలోటు స్పష్టంగా కనిపిస్తోంది. గత దశాబ్ద కాలంలో బుమ్రా, షమీ వంటి బౌలర్ల పుణ్యమా అని ఆ వేదన కాస్త తగ్గినా వీరిలో ఎవరు లేకపోయినా ఫలితాలు జట్టుకు అనుకూలంగా రావడం లేదు. ఆసీస్‌తో బుమ్రా ఒక్కడే ఐదు మ్యాచ్‌లలో 32 వికెట్లు తీస్తే, సిరాజ్, ప్రసిధ్, ఆకాశ్, హార్షిత్ కలిసి తీసింది 35 వికెట్లు. జట్టుకు అవసరమున్న ప్రతిసారీ బుమ్రా వికెట్లు పడగొట్టి భారత్‌ను పోటీలోకి తెచ్చాడు. అయితే అతడికి సహకారం అందించే బౌలర్లే కరువయ్యారు. గత రెండు సిరీస్‌లలో బుమ్రాకు అండగా షమీ కంగారూలను బెంబేలెత్తించాడు. ఇప్పటి వరకూ 36 మ్యాచ్‌లాడిన సిరాజ్, ఇప్పటికీ గేమ్ ఛేంజర్ కాలేకపోతున్నాడు. బుమ్రా లేకుంటే అతడి మీద ఆధారపడొచ్చన్న నమ్మకాన్ని జట్టుకు ఇవ్వలేకపోతున్నాడు. సిడ్నీ టెస్టులో ఆడిన ప్రసిధ్, తరుచూ గాయాలబారిన పడుతూ జట్టులోకి వస్తూ పోతున్నా ఇప్పటికీ అతడు నిలకడగా రాణించలేక పోతున్నాడు. ఆకాశ్, ముకేశ్, హార్షిత్ వంటి బౌలర్లకు అంతర్జాతీయ అనుభవం తక్కువ.

అలాగే చాలాకాలంగా భారత్‌ను వేధిస్తున్న మరో సమస్య ఎడమ చేతి వాటం పేసర్ లేకపోవడం. అర్షదీప్ సింగ్ రూపంలో టీ20లలో ఆ కొరత కాస్త తీరినప్పటికీ అతడు ఇంకా వన్డే, టెస్టులలో నిరూపించుకోలేదు. టెస్టులలో అరంగేట్రమే చేయలేదు. యశ్ దయాల్ రూపంలో ఓ ఆప్షన్ ఉన్నప్పటికీ దేశవాళీలో అతడి ప్రదర్శన అద్భుతం అనిపించేంత గానైతే లేదు. ఐపిఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున అదరగొట్టి బంతిని విసరడంలో కొత్త రికార్డులు నెలకొల్పిన మయాంక్ యాదవ్ ఆశలు కల్పిస్తున్నాడు. కానీ అతడు ఏ మేరకు ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటాడనేది వేచి చూడాలి. అవేశ్ ఖాన్, ముఖేష్ చౌదరి, మోహ్సిన్ ఖాన్, ఉమ్రాన్ మాలిక్ వంటి యువ బౌలర్లను సానబెట్టి వారికి తరుచుగా అవకాశాలు ఇవ్వాలి.

ఎవరో ఒకరి మీద ఆధారపడకుండా బెంచ్‌ను పటిష్టంగా తయారుచేసుకుంటే విదేశీ పిచ్‌లపై ప్రధాన బౌలర్లు లేనప్పటికీ సిరీస్‌లు గెలవడం పెద్ద కష్టమేం కాదు. పేస్‌తో పాటు భారత్ బౌలింగ్‌కు ప్రధాన ఆయుధమైన స్పిన్ విభాగంలోనూ లోటు కనిపిస్తోంది. అశ్విన్ రిటైర్మెంట్‌తో ఆ స్థాయిలో ప్రత్యర్థులను తిప్పులుపెట్టే స్పిన్నర్ భారత్‌కు కరువయ్యాడు. రవీంద్ర జడేజా సైతం కెరీర్ చరమాంకంలోనే ఉన్నాడు. వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ రూపంలో స్పిన్ ఆల్‌రౌండర్లు కనిపిస్తుండటం సానుకూలాంశం అయినప్పటికీ దేశవాళీల్లో రాణిస్తున్న తనుష్ కొటియాన్ వంటి స్పిన్నర్లను తీర్చిదిద్దడం ఆవశ్యకం.



### మహిళల తొలి వన్డేలో..

# టీమిండియా గెలుపు

### 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల తొలి వన్డేలో ఐర్లాండ్‌పై భారత్ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల ద్వైపాక్షిక వన్డే సిరీస్ కోసం ఐర్లాండ్ మహిళా జట్టు తొలిసారి భారత్‌లో పర్యటిస్తోంది. సిరీస్‌లో భాగంగా రాజ్‌కోట్ వేదికగా శుక్రవారం తొలి వన్డే జరిగింది. ఈ మ్యాచ్లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. ఓపెనర్ (కెప్టెన్) గాబీ లెవిస్ 129 బంతుల్లో 92 పరుగులు, 15 ఫోర్లు రొటికట ఎనిమిది పరుగుల తేడాతో సెంచరీ మిస్ చేసుకోగా, మిడిలార్డర్ బ్యాటర్ లియా పాల్ 73 బంతుల్లో 59 పరుగులు, 7 ఫోర్లు చేసి అర్ధ సెంచరీతో రాణించింది. ఆఖర్లో అర్లీన్ కెల్లీ 25 బంతుల్లో 28 పరుగులు, 4 ఫోర్లుతో మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో ఐర్లాండ్ గౌరవప్రదప్రమైన స్కోర్ చేయగలిగింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో వీరు మినహా ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. వికెట్ కీపర్ కౌల్టర్ రెయిలీ 15 పరుగులతో అజేయంగా నిలువగా, సారా ఫోర్బ్స్ 9 పరుగులు, ఉనారేమండ్ హోయ్ 5 పరుగులు, ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 9 పరుగులు, లారా డెలానీ 0తో విఫలమయ్యారు. భారత బౌలరల్లో ప్రియా మిశ్రా రెండు వికెట్లు పడగొట్టగా, దీప్తి శర్మ, సయాలీ సత్‌ఘరే, టిటాస్ సాధు తలో వికెట్ దక్కించుకున్నారు. ఇక 239 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్, 34.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి ఆడుతూ పాడుతూ విజయం సాధించింది. ఓపెనర్ స్మృతి మంధన 29 బంతుల్లో 41 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో మెరుపు ఇన్నింగ్స్ ఆడి టీమిండియా గెలుపుకు పునాదివేసింది. మరో ఓపెనర్ ప్రతీక రావల్ 96 బంతుల్లో 89 పరుగులు, 10 ఫోర్లు, ఒక సిక్స్ చేసి టీమిండియాను లక్ష్యానికి దగ్గర చేసింది. ఆఖర్లో తేజల్ హసబ్నిస్ 46 బంతుల్లో 9 ఫోర్ల సహాయంతో 53 పరుగులు చేసి అజేయంగా మెరుపు అర్థ శతకం సాధించి టీమిండియాను విజయతీరాలకు చేర్చింది. భారత్ ఇన్నింగ్స్‌లో హార్లీన్ డియోల్ 32 బంతుల్లో 20 పరుగులు, జెమీమా రోడ్రిగెజ్ 6 బంతుల్లో 9 పరుగులు, రీచా ఘోష్ 2 బంతుల్లో 8 పరుగులో నాటౌట్‌గా భారత్ విజయంలో తమ వంతు పాత్ర పోషించారు. ఐర్లాండ్ బౌలర్లలో అమీ మగూర్ 3 వికెట్లు పడగొట్టగా, ప్రియ సర్జంట్ ఓ వికెట్ దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ ప్లేయర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ మూడు క్యాచ్‌లు పట్టింది. ఈ గెలుపుతో భారత్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.

### వరల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీలో..

## సాత్విక్, చిరాగ్ జోడీ జోరు

**న్యూఢిల్లీ:** మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీకి కొత్త సీజన్‌లో శుభారంభం లభించింది. ఈ టోర్నమెంట్‌లో ఈ భారత్ ద్వయం తమ జోరును కొనసాగిస్తోంది. కౌలాలంపూర్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో గత ఏడాది రన్నరప్ సాత్విక్-చిరాగ్ ద్వయం 21-15, 21-15తో మలేసియాకు చెందిన నూర్ మొహమ్మద్ అజ్రియాన్-టాన్ వీ కియోంగ్ జోడీపై గెలిచింది. 43 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రెండు గేముల్లో భారత జంట స్పష్టమైన ఆధిపత్యం కనబరిచింది.

ఇక మహిళల డబుల్స్‌లో భారత కథముగిసింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 21-15, 19-21, 19-21తో చైనాకు చెందిన జియా యీ ఫాన్-జాంగ్ షు జియాన్ జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. కాగా మిక్స్‌డ్ డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట 13-21, 20-22తో చైనాకు చెందిన చెంగ్ జింగ్-జాంగ్ చి ద్వయం చేతిలో, మరో భారత్‌కుచెందినజంట సతీశ్ కరుణాకరన్-ఆద్యా వరియత్ 10-21, 17-21తో మలేసియాకు చెందిన సూన్ హువార్ గో-షెవోన్ జెమీలాయ్ జోడీ చేతిలో పరాజయం చవిచూశాయి. కాగా సింగిల్స్ విభాగంలోనూ భారత పోరాటం ముగిసింది. పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రణయ్ 8-21, 21-15, 21-23తో చైనాకు చెందిన లీ షి ఫెంగ్ చేతిలో ఓటమి పాలయ్యాడు.

## తొలి మ్యాచ్‌లో సన్ రైజర్స్ చిత్తు

### 97 పరుగుల తేడాతో ఎంఐ కేఫ్ టౌన్ గెలుపు



**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా టి20 లీగ్-2025ను డిఫెండింగ్ ఛాంపియన్స్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఘోర ఓటమితో ఆరంభించింది. సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా ఎంఐ కేప్ టౌన్‌తో జరిగిన మ్యాచ్‌లో 97 పరుగుల తేడాతో సన్ రైజర్స్ పరాజయం పాలైంది. 175 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ ఈస్టర్న్ కేఫ్ ఎంఐ బౌలర్ల ధాటికి 15 ఓవర్లలో కేవలం 77 పరుగులకే కుప్పకూలింది. ఎంఐ ఆల్ రౌండర్ డెలానో పోట్‌గేటర్ 5 వికెట్లతో ఈస్టర్న్ కేప్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో 3 ఓవర్లు బౌలింగ్ చేసిన పోట్‌గిటర్ కేవలం 10 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అతడితో పాటు ట్రెంట్ బౌల్ట్ రెండు, లిండే, ఒమర్జాయ్ తలా వికెట్ సాధించారు. సన్ రైజర్స్ బ్యాటర్లలో కెప్టెన్ ఐడెన్ మార్‌క్రమ్ 19 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, మిగితా బ్యాటర్లంతా పూర్తిగా తేలిపోయారు. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ కేప్టౌన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. మొదటి ఓవర్లోనే సన్ రైజర్స్ పేసర్ మార్కో జానెసన్, రీజా హెండ్రిక్స్‌ను ఔట్ చేసిన కేప్‌టౌన్ జట్టుకు బిగ్ షాకిచ్చాడు. ఆ తర్వాత రాస్సీ వాన్ డెర్ డస్సెన్ 16 పరుగులు, కానర్ ఎస్టెరీహాజెన్ 22 పరుగులు చేసి ఎంఐ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అయితే వీరిద్దరూ వరుస క్రమంలో ఔట్ కావడంతో కేప్టౌన్ జట్టు మళ్లీ కష్టాల్లో పడింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన యువ ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసం సృష్టించాడు. సన్ రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మైదానం నలుమూలల బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 29 బంతులు మాత్రమే ఎదుర్కొన్న జూనియర్ ఏబీడీ 2 ఫోర్లు, 6 సిక్సర్లతో 57 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు, పోట్‌గిటర్ ఆఖరిలో 12 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్సర్‌తో 25 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. సన్ రైజర్స్ బౌలర్లలో మార్కో జానెసన్, గ్లీసన్ తలా రెండు వికెట్లు సాధించగా, బేయర్స్ స్వాన్‌పోయెల్, లైమ్ డాసన్, హార్మర్ తలా వికెట్ సాధించారు.

## ఖోఖో వరల్డ్ కప్‌కు భారత్ జట్లు ఖరారు

**న్యూఢిల్లీ:** తొలిసారిగా నిర్వహిస్తున్న ప్రపంచ కప్ ఖోఖో టోర్నమెంట్‌కు భారత్ జట్లను ఎంపిక చేశారు. ప్రపంచ కప్‌లో పాల్గొనే మహిళా, పురుష జట్లకు సంబంధించి క్రీడాకారులను ఖరారు చేస్తూ భారత్ ఖోఖో సమాఖ్య నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వీటికి సంబంధించి ఖోఖో సమాఖ్య మహిళ, పురుష జట్ల వివరాలను ప్రకటించింది. ఖోఖో భారత్ మహిళా జట్టుకు ప్రియాంక ఇంగ్లే కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, పురుషుల జట్టుకు ప్రతీక వాయకర్ నాయకత్వం వహించనున్నాడు. ప్రియాంక బృందానికి సుమిత్ భాటియా, ప్రతీక్ జట్టుకు అశ్వని కుమార్ ప్రధాన కోచ్‌లుగా మార్గదర్శనం చేస్తారు. కాగా ప్రపంచ కప్‌లో పాల్గొనే భారత పురుషుల జట్టులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పోతిరెడ్డిశివారెడ్డికి అవకాశం లభించింది. ప్రకాశం జిల్లా ఈదర గ్రామానికిచెందిన 26 ఏళ్ల శివారెడ్డి అల్టిమేట్ ఖోఖో లీగ్‌లో ముంబై ఖిలాడీస్, గుజరాత్ జెయింట్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఇక ఖోఖో ప్రపంచ కప్ మ్యాచ్‌లను ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో, గ్రేటర్ నోయిడా స్టేడియంలో ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.